## విలేకరులు కావలెను.

ఎపి టుడే AP TODAY NEWS న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న ఎపి టుడే న్యూస్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికి, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

-: సంప్రదించండి :-

8520060508



RNI T/AP/2024/0521/1966/1393

www.aptodaynews.com

తెలుగు దినపత్రిక

రేపటి కోసం...

# ఎపి టుడే AP TODAY NEWS న్యూస్








పబ్లిషర్ : ఆంధ్రప్రదేశ్,తెలంగాణ.. సంపుటి : 01 సంచిక : 193 ఎడిటర్ : సానె మనోజ్ కుమార్ పేజిలు : 8, వెల రూ. 5, /- శుక్రవారం -25 - ఏప్రిల్ - 2025


## ప్రపంచ మానసిక ఆరోగ్య సూచీలో హైదరాబాద్ ప్లేస్ దారుణం!




- సేపియన్ ల్యాబ్స్ 'మెంటల్ స్టేట్ ఆఫ్ ది వరల్డ్' నివేదిక వెల్లడి
- మానసిక ఆరోగ్యంలో ప్రపంచ, దేశ సగటు కన్నా హైదరాబాద్ స్కోర్ తక్కువ.
- యువత (18-24 ఏళ్లు) మానసికంగా తీవ్రంగా ప్రభావితం
- సామాజిక బంధాల క్షీణత, స్మార్ట్‌ఫోన్ వినియోగం, ఆహారపు అలవాట్లు, పర్యావరణ కారకాలు ప్రధాన కారణాలు
- నగర జనాభాలో 32% మంది మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడి.

హైదరాబాద్ : హైదరాబాద్ నగర యువత మానసిక ఆరోగ్యం ఆందోళనకర స్థాయిలో క్షీణిస్తున్నట్లు అంతర్జాతీయ సంస్థ సేపియన్ ల్యాబ్స్ నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది.

## భారత్ వెనక్కి తగ్గబోతోంది.. డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన..!



న్యూఢిల్లీ : భారత్-అమెరికా మధ్య దశాబ్దాలుగా ఎన్నో అంశాల్లో సహకారం కొనసాగుతోంది. అయితే తాజాగా రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న దూకుడు నిర్ణయాల నేపథ్యంలో ఇరు దేశాల బంధంపై ప్రభావం పడుతోంది.ముఖ్యంగా వలసలు, సుంకాల పెంపు వంటి చర్యలతో భారత్ కు ట్రంప్ చికాకు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎదురవుతున్న వ్యతిరేకత నేపథ్యంలో అనూహ్యంగా ట్రంప్ తన ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ను కుటుంబంతో సహా భారత్ కు పంపారు. తద్వారా భారత్ నుంచి తమకేం కావాలో చెప్పేశారు.ఈ నేపథ్యంలో భారత్-అమెరికా మధ్య సుంకాల విషయంలో నెలకున్న వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టే చర్యలు ఊపందుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా అమెరికా వస్తువుల దిగుమతుల విషయంలో సుంకాల్ని మరింతగా తగ్గించుకునేందుకు

మిగతా.. 2లో




## ప్రజలు అంగీకరిస్తేనే.. అదనపు భూసేకరణ

- రైతులు ఆందోళన చెందవద్దు
- శంషాబాద్?ఎయిర్?పోర్టు కట్టపోతే పదిశాతం విమానాలు దిగేవి కాదు..
- వందేళ్లను దృష్టిలో పెట్టుకున అమరావతి నిర్మాణం - మంత్రి నారాయణ

అమరావతి : : అమరావతి రాజధాని ప్రజలు అంకీకరిస్తేనే భూసేకరణ చేస్తామని, లేకపోతే ల్యాండ్ పూలింగ్ పై ప్రభుత్వం ఆలోచిస్తుందని మంత్రి పొంగూరి నారాయణ అన్నారు.

మిగతా.. 2లో

# ప్రజా సేవల్లో హ్యూమానిటీ..
# పాలనలో ఏఐ

- పాత విధానాల స్థానంలో నూతన సాంకేతికత
- రాష్ట్రంలో త్వరలోనే భారీ డేటా లేక్
- వేగంగా భూరికార్డుల డిజిటలైజేషన్
- టెక్నాలజీతో రియల్‌టైమ్‌లో సేవల డెలివరీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



పాలనలో ఏఐ వినియోగించినా మానవీయకోణం ముఖ్యం అన్నారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. సచివాలయంలో రెండు రోజులపాటు జరగనున్న ఏఐ వర్క్‌షాపులో ఆయన మాట్లాడుతూ.. పాలనలో ఏఐ వినియోగించినా మానవీయకోణం ముఖ్యమని స్పష్టం చేశారు.. టెక్నాలజీ వినియోగంతో రియల్‌టైమ్‌లో సేవల డెలివరీ చేయవచ్చు అని.. స్మార్ట్ పాలనకు ప్రాధాన్యత ఇస్తాం.. త్వరలో భారీ డేటా లేక్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు..పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌కు ప్రాధాన్యత ఇస్తూనే, ప్రజలకు సేవల విషయంలో మానవీయకోణం చూపాలన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ఏఐ ఆధారిత స్మార్ట్ వ్యవస్థ ఏర్పాటుతో రియల్ టైమ్‌లో సేవలు అందించవచ్చు అని పేర్కొన్నారు..

అమరావతి : : పాలన లో ఆర్టిఫిషియల్ ఇంటిలి జెన్స్‌కు ప్రాధాన్యత ఇస్తూనే, ప్రజలకు సేవల విషయంలో మానవీయకోణం చూపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏఐ ఆధారిత స్మార్ట్ వ్యవస్థ ఏర్పాటుతో

మిగతా.. 2లో

## పంచాయితీ డబ్బులు పంచాయితీకే ఖర్చు పెట్టాలి..



అమరావతి : : పంచాయితీ డబ్బులు పంచాయితీకే ఖర్చు పెట్టాలని స్పష్టం చేశారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవానికి హాజరయ్యారు పవన్.. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్, ఇతర అధికారులు పాల్గొన్నారు..

మిగతా.. 2లో



## ఈ సస్పెన్షన్ తాత్కాలికమే... మళ్లీ వస్తా: దువ్వాడ శ్రీనివాస్

- క్రమశిక్షణ పరమైన కారణాలతో దువ్వాడపై సస్పెన్షన్ వేటు
- ఇటీవలే సస్పెండ్ చేసిన వైసీపీ హైకమాండ్
- పార్టీ కోసం చాలా కష్టపడి పనిచేశానన్న దువ్వాడ
- రాజకీయ క్రీడలో బలైపోయానేమో అనిపిస్తోందని వెల్లడి

అమరావతి : ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ను క్రమ శిక్షణ పరమైన కారణాలతో వైసీపీ నుంచి సస్పెండ్ చేయడం తెలిసిందే. తన సస్పెన్షన్ పై దువ్వాడ శ్రీనివాస్ ఓ వీడియోలో స్పందించారు.

## "కూలీ' అనే పదం వాడొద్దు'.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు



అమరావతి : ఏపీలో అమరావతి లోని సికె కన్వెన్షన్ హాల్లో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ సభ (గురువారం) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం, గ్రామీణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. మంగళగిరిలో జరిగిన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవంలో పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను పంచాయతీరాజ్ శాఖను చాలా ఇష్టంగా ఎంచుకున్నానని చెప్పారు. పల్లెల్లో ఉండడం అంటే తనకు ఇష్టమని తెలిపారు. పల్లె నిధులు వాటికే ఉపయోగించాలని చెప్పారు. అధికారుల కృషితో గ్రామాల్లో

మిగతా.. 2లో

## మరో ఎన్నికల హామీ అమలు - వారి ఖాతాల్లో నిధుల జమ..!!




అమరావతి : ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసు కుంది. ఎన్నికల సమ యంలో ఇచ్చిన కీలక హామీ అమలు ము హూర్తం ఖరారు చేసింది. ఈ మేరకు లబ్ధిదారుల ఖాతాల్లో నిధుల జమ కాను న్నాయి. ఇప్పటికే సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఉచిత వంట గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేస్తుండగా ఇతర పథకాల అమలుకు కసరత్తు కొనసాగుతోంది. అందులో భాగంగా మరో పథకం అమలు పైన చంద్రబాబు నిర్ణయం ప్రకటించారు.

ఎన్నికల హామీ అమలు

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మత్స్యకార భరోసా నిధులు పెంచి విడుదల చేసేలా

మిగతా.. 2లో

## హైదరాబాద్ ఓల్డ్ సిటీలో స్లీపర్ సెల్స్.. తెలంగాణ బీజేపీ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్ : హైదరాబాద్ పాతబస్తీలో స్లీపర్ సెల్స్ ఉన్నారని ఎన్ఐఏ, ఐబీ సంస్థలు గతంలో హెచ్చరించాయని పాతబస్తిలో అక్రమంగా ఉంటున్న వారిని తరిమికొట్టాలని బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ డిమాండ్ చేశారు.వీసా గడువులు తీరినా ఇంకా అనేక మంది అక్రమ వలసదారులు, బంగ్లాదేశీయులు, పాకిస్తానీలు, టూరిస్టులు ఓల్డ్ సిటీలో అక్రమంగా ఉంటున్నారని మీడియాలో కథనాలు వచ్చాయని ఇలాంటి వారిపై ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. ఈ విషయంలో పోలీసులకు స్వేచ్ఛనివ్వాలన్నారు.

## పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు తెలంగాణ ప్రభుత్వం సంతాపం



హైదరాబాద్ : : మంగళవారం మధ్యాహ్నం ఉగ్రవాదులు.. కశ్మీర్‌లోని పహ ల్గామ్ ప్రాం తంలో ఉగ్ర వాదులు తుపాకులతో విరు చుకుపడగా.. 26 మంది పర్యాటకులు మృతి చెందారు. కాగా ఈ ఘటనతో యావత్ భారతదేశం ఉలిక్కిపడిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఘటన సమయంలో జపాన్ పర్యటనలో ఉన్న

మిగతా.. 2లో



## తెలంగాణ ప్రజలకు బిగ్ అలర్ట్.. రెండు రోజులు బయటికి రావద్దు!

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో రోజు రోజుకు ఎండలు మండుతున్నాయి. తెలంగాణలో రానున్న రెండు రోజుల పాటు ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-3 డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతా వరణ శాఖ తెలిపింది.ఈ మేరకు రాష్ట్రంలోని

మిగతా..2లో






# దేశ ఐక్యత, సమగ్రత కోసం కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది

- ఈ సమావేశంలో ఉగ్రవాదుల దాడిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు
- ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకులుకు బాధితుల కుటుంబాలకు సంతాపం
- ఈ సమావేశం కోసం రాహుల్ గాంధీ అమెరికా పర్యటనను అర్ధాంతరంగా రద్దు చేసుకుని ఢిల్లీకి వచ్చారు




న్యూఢిల్లీ : కశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రవాద దాడిపై ఈ రోజు ఢిల్లీలో CWC అత్యవసర సమావేశంలో ఏర్పాటు చేశారు. ఉదయం 10. 30 గంటలకు ఈ సమావేశం ప్రారంభం కాగా.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షత వహించగా.. రాహుల్ గాంధీ , సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, జైరామ్ రమేష్, కుమారి సెల్జా, రమేష్ చెన్నితల వంటి సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశం కోసం రాహుల్ గాంధీ అమెరికా పర్యటనను అర్ధాంతరంగా రద్దు చేసుకుని ఢిల్లీకి వచ్చారు. కాగా ఈ సమావేశంలో ఉగ్రవాదుల దాడిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు.అలాగే ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన

మిగతా.. 2లో



## కశ్మీర్‌లో చిక్కుకున్న తెలంగాణ పర్యాటకులు..హెల్ప్ లైన్ నెంబర్లు ఏర్పాటు

హైదరాబాద్ : జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో ఈ నెల 22న ఉగ్ర వాదులు.. పర్యాటకులపై కాల్పులు జరపగా 26 మంది మృతి చెందారు. ఈ దాడి అనంతరం జమ్మూ, కశ్మీర్ ప్రాంతంలో హై అలర్ట్ ప్రకటించారు. దీంతో అక్కడకు పర్యటనకు

మిగతా.. 2లో

ఏపీ టుడే AP TODAY

శుక్రవారం - 25 - ఏప్రిల్ - 2025

## "'కూలీ' అనే పదం వాడొద్దు'.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

వేగవంతమైన అభివృద్ధి సాగుతోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. బిల్లులు రాక పోయిన పనులు చేసిన గుత్తేదారులకు డిప్యూటీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో ఉపాధి హామీ పథకంలో 75 లక్షల మందికి పైగా శ్రామికులు నిధులు ఇచ్చామని డిప్యూటీ సీఎం పవన్ పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకంలో 'కూలీ' అనే పదానికి బదులుగా గ్రామీణ వికాస శ్రామికుడు అనే పదాన్ని వాడాలని ఆయన సూచించారు. ఈ క్రమంలో పవన్ కళ్యాణ్ గత వైసీపీ ప్రభుత్వ పాలన పై నిప్పులు చెరిగారు. గత ప్రభుత్వం వల్ల గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. గతంలో చాలా తండాలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నానని తెలిపారు. అభివృద్ధి చేయాలని నిర్ణయించా.. ఈ క్రమంలో చిన్న పైరవీలు చేసినా చర్యలు తప్పవని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు.

## ప్రపంచ మానసిక ఆరోగ్య సూచీలో హైదరాబాద్ ప్లేస్ దారుణం!

మొదటి పేజి తరువాయి

'మెంటల్ స్టేట్ ఆఫ్ ది వరల్డ్' పేరుతో విడుదల చేసిన ఈ నివేదిక, ప్రపంచవ్యాప్తంగా మానసిక ఆరోగ్య సూచీల్లో హైదరాబాద్ నగరం వెనుకబడినట్లు స్పష్టం చేసింది. ముఖ్యంగా యువతరం తీవ్రమైన మానసిక ఒత్తిడి, గందరగోళాన్ని ఎదుర్కొంటున్నట్లు ఈ అధ్యయనం తేల్చింది. సేపియన్ ల్యాబ్స్ ప్రపంచవ్యాప్తంగా 75 వేల మంది (18-55 ఏళ్లు, ఆపైబడిన వారు) నుంచి వివరాలు సేకరించి మానసిక ఆరోగ్య సూచీ స్కేల్ ఆధారంగా ఈ నివేదికను రూపొందించింది. ఈ స్కేల్ ప్రకారం, ప్రపంచ సగటు స్కోర్ 63 కాగా, హైదరాబాద్ నగరం కేవలం 58.3 స్కోర్‌తో సరిపెట్టుకుంది. దేశంలోని మెట్రో నగరాల్లో పోల్చినా హైదరాబాద్ పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఢిల్లీ 54.4 స్కోర్‌తో హైదరాబాద్ తర్వాత స్థానంలో నిలిచింది. మానసిక ఆరోగ్యాన్ని 'తీవ్ర ఇబ్బంది' నుంచి 'వృద్ధి చెందడం' వరకు వివిధ కేటగిరీలుగా %వీనా% స్కేల్ విభజిస్తుంది. హైదరాబాద్ నగరం సగటున 'ఎండ్యూరింగ్' , 'మేనేజింగ్' కేటగిరీల మధ్య ఉందని నివేదిక తెలిపింది. "నగర జనాభాలో దాదాపు 32 శాతం మంది 'బాధపడుతున్న' లేదా 'కష్టపడుతున్న' కేటగిరీలలో ఉన్నారు. ఇది వారిలో భావోద్వేగ నియంత్రణ లోపించడం, సంబంధాలు బలహీనపడటం, మానసిక పనితీరు తగ్గడం వంటి లక్షణాలను సూచిస్తోంది" అని సేపియన్ ల్యాబ్స్ డైరెక్టర్ శైలేందర్ స్వామినాథన్ వివరించారు.

యువతే ఎక్కువగా ప్రభావితం

ఈ నివేదికలో అత్యంత ఆందోళన కలిగించే అంశం యువత మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం ఎక్కువగా ఉండటం. 55 ఏళ్లు పైబడిన వారు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 102.4 స్కోర్ సాధించగా, 18 నుంచి 24 ఏళ్ల మధ్య వయసున్న యువత మాత్రం సగటున బేస్‌లైన్ కన్నా కేవలం 27 పాయింట్లు అధికంగా సాధించి 'ఎండ్యూరింగ్' కేటగిరీలో నిలిచారు. "దాదాపు సగం మంది యువకులు ఏదో ఒక రకమైన మానసిక బాధను, మనసును బలహీనపరిచే భావాలను అనుభవిస్తున్నారని మా డేటా స్పష్టం చేస్తోంది" అని సేపియన్ ల్యాబ్స్ ప్రధాన శాస్త్రవేత్త తారా త్యాగరాజన్ తెలిపారు.

కారణాలు అనేకం

హైదరాబాద్ వంటి నగరాల్లో యువత మానసిక సంక్షోభానికి అనేక కారణాలున్నాయని నివేదిక విశ్లేషించింది. సామాజిక బంధాల విచ్ఛిన్నం: కుటుంబ వ్యవస్థ, స్నేహ బంధాలు బలహీనపడటం, పెరుగుతున్న వ్యక్తివాదం, పిల్లలతో గడిపే సమయం తగ్గడం వంటివి ఒంటరితనాన్ని పెంచుతున్నాయని నివేదిక పేర్కొంది. ఒకరితో ఒకరు సమస్యలను పంచుకునే అవకాశాలు తగ్గడం మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. చిన్న వయసులోనే స్మార్ట్‌ఫోన్: చిన్నతనం నుంచే స్మార్ట్‌ఫోన్ వాడకం పెరగడం విషాదం, నిరాశ, దూకుడు స్వభావం, ఆత్మహత్యా ఆలోచనలు వంటి వాటికి ఆస్కారం కల్పిస్తోందని నివేదిక హెచ్చరించింది. ఇది నిద్రలేమి, సైబర్ బెదిరింపులు, హానికరమైన కంటెంట్‌కు గురయ్యే ప్రమాదాన్ని పెంచుతోంది. పర్యావరణ ప్రభావం: ఆహారం, నీటిలో కలుస్తున్న పురుగుమందులు, భారీ లోహాలు, మైక్రోప్లాస్టిక్‌లు మెదడు అభివృద్ధిపై, ముఖ్యంగా పిల్లలు, యుక్తవయస్కులలో, ప్రత్యక్ష ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయని నివేదిక నిర్ధారించింది. ఆహారపు అలవాట్లు: అతిగా ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు తినేవారిలో మానసిక క్షోభ ఎక్కువగా ఉండే అవకాశం ఉందని తేలింది. "గత 15 ఏళ్లలో %ఖూఖీ% వినియోగం గణనీయంగా పెరిగింది. కొన్ని సందర్భాల్లో మానసిక అనారోగ్యానికి ఇది 30% వరకు కారణమవుతోందని మా డేటా సూచిస్తోంది" అని నివేదిక వివరించింది.

## భారత్ వెనక్కి తగ్గబోతోంది.. డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన..!

మొదటి పేజి తరువాయి

ప్రధాని మోడీ అంగీకరించినట్లు తెలుస్తోంది. ఇదే విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా ప్రకటించారు. భారత్ తన సుంకాల్ని మరింత తగ్గించుకునేందుకు అంగీకరించినట్లు ట్రంప్ వెల్లడించారు. ఈ మేరకు తనకు సమాచారం అందిందన్నారు. భారతదేశం సుంకాలను తగ్గిస్తుందని తనకు అర్థమైందని ట్రంప్ తన ఓవల్ కార్యాలయంలో మీడియాకు తెలిపారు. అయితే, నిర్దిష్ట ఉత్పత్తులు, సమయం లేదా నిర్ధారణకు సంబంధించిన మరిన్ని వివరాలు అందాల్సి ఉందన్నారు. రెండు దేశాల మధ్య కొనసాగుతున్న వాణిజ్య చర్చల నేపథ్యంలో ఇది జరిగిందని ట్రంప్ తెలిపారు. అమెరికాకు విదేశాల్లో ఉన్న 15 వాణిజ్య ఒప్పంద భాగస్వాముల్లో భారత్, చైనా కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో వాణిజ్య సమస్యలను పరిష్కరించుకోవడానికి, చర్చలను ముందుకు తీసుకెళ్లడానికి వాషింగ్టన్‌లో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై భారత్, అమెరికా అధికారులు అధికారిక చర్చలను ప్రారంభించనున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశాల్లో సుంకాల విషయంలో పలు కీలక ఒప్పందాలు జరిగే అవకాశం ఉంది. అమెరికా వాణిజ్య ప్రతినిధి కార్యాలయం చెప్పిన వివరాల ప్రకారం ఈ ఒప్పందం రెండు దేశాల ఉద్యోగులు, రైతులు, వ్యాపారవేత్తలు, మహిళలకు అవకాశాలను కల్పిస్తుంది. అలాగే విదేశీ మార్కెట్లలో అమెరికా ఉత్పత్తులను మరింతగా పొందేందుకు వీలు కల్పిస్తుంది. దీని వల్ల అమెరికా వాణిజ్య లోటు కూడా భారీగా తగ్గే అవకాశమున్నట్లు సమాచారం.

## ప్రజలు అంగీకరిస్తేనే.. అదనపు భూసేకరణ

మొదటి పేజి తరువాయి

వచ్చే నెల 2వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాజధాని అమరావతిలో పర్యటించనున్నారు. సభ ఏర్పాటు చేసే వేదికను మంత్రి నారాయణ, అధికారులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని ఏర్పాట్లకు సంబంధించి ఎలాంటి లోటు పాట్లు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదనపు ల్యాండ్ పూలింగ్ విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడుతున్నామని మంత్రి నారాయణ చెప్పారు. హైదరాబాద్‌లో గతంలో ఒక ఎయిర్‌పోర్ట్ ఉండేదని అయినా శంషాబాద్ విమానాశ్రయాన్ని నిర్మించారని గుర్తుచేశారు. హైదరాబాద్‌లో ఇప్పుడు రెండో ఎయిర్‌పోర్ట్ లేకపోతే పదిశాతం విమానాలు కూడా దిగేవి కావన్నారు. రానున్న 100 సంవత్సరాలను దృష్టిలో పెట్టుకొని సీఎం చంద్రబాబు అమరావతి నిర్మాణాన్ని ఏర్పాటు చేస్తున్నారని మంత్రి నారాయణ పేర్కొన్నారు. అమరావతి రాజధాని పనులు పునః ప్రారంభానికి ప్రధాని నరేంద్రమోదీ హాజరవుతారని తెలిపారు. మోదీ రాకకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ప్రధాని పర్యటన సందర్భంగా ప్రజలు వచ్చేందుకు 8 రోడ్లను పోలీస్ అధికారులు గుర్తించారని.. ఎక్కడ ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారాయణ అన్నారు. ప్రధాని సభ కోసం వచ్చే వారు వాహనాలు పార్కింగ్ చేయడానికి మొత్తం 11 ప్రాంతాలను గుర్తించామని తెలిపారు. ప్రధాని కేవలం గంటన్నర మాత్రమే అమరావతి పర్యటన కోసం సమయం ఇచ్చారని తెలిపారు. ప్రధాని మోదీ భద్రత దృష్ట్యా పటిష్ట చర్యలు చేపడుతున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు.

## ఈ సస్పెన్షన్ తాత్కాలికమే... మళ్లీ వస్తా: దువ్వాడ శ్రీనివాస్

మొదటి పేజి తరువాయి



ఈ నెల 22న వైసీపీ తనను సస్పెండ్ చేసిందని, ఆ మేరకు విడుదల చేసిన ప్రకటనపై తన అభిప్రాయం తెలియ జేస్తున్నానని వెల్లడించారు. "వైసీపీ గురించి మాట్లాడుకునే ముందు జగన్ గారి గురించి మాట్లాడుకోవాలి. నాకు ఈ స్థాయిని, హోదాను ఇచ్చింది జగనే... అందుకు గాను ఆయనకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. పార్టీ కోసం నేను చాలా కష్టపడి పనిచేశాను... పార్టీకి గొంతుకలా మారాను... నాడు ప్రతిపక్షాల మీద గట్టిగా విరుచుకుపడ్డాను. ఎంతో కష్టపడి పనిచేసిన నన్ను... అకారణంగా, వ్యక్తిగత కారణాలు అనే కారణంతో సస్పెండ్ చేశారని తెలిసింది. నా హృదయంలో జగన్ మోహన్ రెడ్డి గారు ఎప్పటికీ నిలిచి ఉంటారు. అయితే, రాజకీయ క్రీడలో నేను బలయ్యానేమో అనిపిస్తోంది. పాతికేళ్లుగా ప్రజా జీవితంలో ఉంటూ, ప్రజాసేవనే పరమావధిగా భావించిన నేను ఎప్పుడూ పార్టీకి ద్రోహం చేయలేదు, అవినీతి చేయలేదు, లంచాలు తీసుకోలేదు, అధికార దుర్వినియోగానికి పాల్పడలేదు, భూకబ్జాలు చేయలేదు... పార్టీ కోసమే అహర్నిశలు పనిచేశాను. తాజాగా జరిగిన పరిణామాన్ని స్వీకరిస్తున్నాను. సస్పెన్షన్ అంటే తాత్కాలిక విరామం అని అర్థం. ఈ తాత్కాలిక విరామాన్ని ప్రకటించినప్పుడు నాకొకటి గుర్తొస్తోంది. గురజాడ అప్పారావు గారు ఓ మాట చెప్పారు... విజయం కోసం విసుగును వీడి విరామమెరుగక పనిచేయండోయ్ అన్నారు... నేను కూడా ఆ విధంగానే విరామం లేకుండా పనిచేస్తాను... కష్టపడి పనిచేస్తాను... స్వతంత్రుడిగా, తటస్థుడిగా, నన్ను నమ్ముకున్న ప్రజల కోసం, నా గ్రామాల కోసం, నాపై ఆధారపడి ఉన్న కార్యకర్తల కోసం, అభిమానుల కోసం నిరంతరం మరింత రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తాను... ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. గ్రామగ్రామాల్లో ఇంటింటికీ ఈ దువ్వాడ శ్రీనివాస్ మళ్లీ వస్తాడు... అన్నింటికీ కాలమే తీర్పు చెబుతుంది. నాకు ఇంతటి గౌరవాన్ని ఇచ్చిన టెక్కలి నియోజకవర్గ ప్రజలను ఎప్పటికీ మర్చిపోను. నా ఊపిరి ఉన్నంత వరకు వారి సేవలోనే నిమగ్నమై ఉంటాను. నా సేవలు ఎక్కడ అవసరమైతే అక్కడ నేను ప్రత్యక్షంగా ఉపయోగపడతాను. ఇప్పటివరకు అవకాశం ఇచ్చిన వైసీపీ అధినేత జగన్ కు నా హృదయపూర్వక నమస్కారాలు" అంటూ దువ్వాడ శ్రీనివాస్ తన వీడియోలో పేర్కొన్నారు.

# ప్రజా సేవల్లో హ్యూమానిటీ.. పాలనలో ఏఐ

మొదటి పేజి తరువాయి



రియల్ టైమ్‌లో సేవలు అందించవచ్చని... ఇందుకోసం పాత విధానాల స్థానంలో నూతన సాంకేతికతను ప్రవేశ పెట్టాల్సి ఉందన్నారు. 'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్' అంశంపై గురువారం సచివాలయంలో ఉన్నతాధికారులతో జరిగిన వర్క్‌షాప్‌ను ప్రారంభించి, ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపైన ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు. టెక్నాలజీ అనేది ప్రజల కోసం ఉపయోగపడాలని, రాష్ట్రంలో భారీ డేటా లేక్‌ను ఏర్పాటు చేయడంపై దృష్టి పెట్టామని ముఖ్యమంత్రి అన్నారు. 30 ఏళ్లనాడు చేసిన ప్రయత్నంతో నేడు ఏపీ టెక్నాలజీలో కీలకంగా ముందుందని ప్రస్తావించారు. మన ప్రభుత్వ వ్యవస్థల్లో మేధాసంపత్తి ఉన్నవారు ఉన్నప్పటికీ ఇంకా పాత విధానాలు అనుసరిస్తున్నారని, పాలనలో తీరు మారాలన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతుల్లో అధికంగా 75 శాతం భూసంబంధితమైనవే ఉన్నాయని, ఈ సమస్య పరిష్కారానికి త్వరితగతిన భూ రికార్డుల డిజిటలైజేషన్ చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఒకప్పుడు ఇస్రో ఉపగ్రహ ప్రయోగాలను ఆశ్చర్యంగా చూశామని, ఇప్పుడు మన స్టార్టప్‌లు రూ.30 కోట్లతో ఉపగ్రహాలను తయారు చేస్తున్నాయని, దీంతో ప్రపంచం మనవైపు గర్వంగా చూస్తోందన్నారు. ఈ వర్క్‌షాప్ దేశానికి ఒక నమూనాగా నిలుస్తుందని, డిజిటల్, డైనమిక్, ప్రజల కోసం పని చేసే పాలనకు ఇది ఆరంభమని ముఖ్యమంత్రి అన్నారు. రెండు రోజుల పాటు జరిగే వర్క్‌షాప్‌లో గుడ్ గవర్నెన్స్ కోసం ఏఐ సహా నూతన టెక్నాలజీ వినియోగం, పౌర సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించడంపై ప్రధానంగా చర్చ జరుగుతుంది. వర్క్‌షాప్‌లో మొదటిరోజు కార్యదర్శులు హాజరుకాగా, రెండోరోజు విభాగాధిపతులు పాల్గొంటారు. ఈ వర్క్‌షాప్‌కు సీఎస్, డీజీపీ, వివిధ శాఖల అధికారులు, కేంద్ర ఐటీ శాఖ మాజీ సెక్రటరీ చంద్రశేఖర్, వాద్వాని సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ సీఈవో ప్రకాష్ కుమార్, డబ్ల్యుజీడీటీ డీన్ కమల్ దాస్ హాజరయ్యారు.

# ఉగ్రవాదులకు ప్రధాని మోదీ స్ట్రాంగ్ వార్నింగ్

న్యూఢిల్లీ : జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో అమాయక పౌరులపై జరిగిన పాశవిక ఉగ్రదాడి ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన ఉగ్రవాదులకు, వారి వెనుక ఉన్న శక్తులకు ఊహకు కూడా అందని రీతిలో కఠిన శిక్ష తప్పదని ఆయన గట్టిగా హెచ్చరించారు. బిహార్‌లో జరిగినఓ బహిరంగ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ప్రధాని మోదీ పహల్గామ్ ఉగ్రదాడి ఘటనపై తొలిసారిగా నేరుగా స్పందించి, కీలక వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దాడిని కేవలం కొందరు వ్యక్తులపై జరిగిన దాడిగా కాకుండా, యావత్ భారతదేశంపై జరిగిన దాడిగా పరిగణిస్తున్నామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. "ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులకు, దీని వెనుక కుట్ర పన్నిన వారికి వారి ఊహకు కూడా అందని శిక్ష పడుతుంది. శిక్ష పడి తీరుతుంది. ఉగ్రవాదుల మిగిలిన మూలాలను కూడా మట్టిలో కలిపే సమయం ఆసన్నమైంది," అని ఆయన ఉద్ఘాటించారు. అమాయక ప్రజలను అతి కిరాతకంగా చంపిన ముష్కరులు ఎక్కడున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారిని శిక్షించి తీరుతామని అన్నారు. 140 కోట్ల మంది భారతీయుల సమిష్టి సంకల్ప శక్తి ఉగ్రవాదుల వెన్ను విరుస్తుందని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా నిలుస్తుందని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతి భారతీయుడిలో ఈ దాడి పట్ల తీవ్ర బాధ, ఆగ్రహం వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు భారతదేశం దృఢ సంకల్పంతో ఉందని, ఉగ్రవాద చర్యల ద్వారా దేశ ఐక్యతా స్ఫూర్తిని దెబ్బతీయలేరని ఆయన అన్నారు. ఉగ్రదాడిని ఖండిస్తూ, భారత్‌కు అండగా నిలిచిన అంతర్జాతీయ సమాజానికి, వివిధ దేశాల నాయకులకు ప్రధానమంత్రి మోదీ కృతజ్ఞతలు తెలిపారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ ఈ క్లిష్ట సమయంలో భారత్‌కు మద్దతుగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో భారత్ వెనకడుగు వేయదని, న్యాయం జరిగేలా చూస్తామని ప్రపంచానికి సందేశం ఇచ్చారు. "భారతదేశం ప్రతి ఉగ్రవాదిని, వారి మద్దతుదారులను గుర్తించి, వెంటాడి శిక్షిస్తుంది," అని బిహార్ వేదికగా ప్రధాని స్పష్టం చేశారు. అంతకుముందు, బిహార్‌లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ, దేశ వేగవంతమైన అభివృద్ధికి శాంతిభద్రతలు అత్యంత కీలకమని ప్రధాని నొక్కి చెప్పారు. 'వికసిత భారత్' లక్ష్య సాధనకు 'వికసిత బిహార్' నిర్మాణం ఎంతో ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. పాకిస్తాన్, దాని ఉగ్రవాదులకు ప్రధాని నరేంద్రమోడీ మాస్ వార్నింగ్ ఇచ్చారు. గురువారం బీహార్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీ ప్రపంచానికి తెలిసేలా సందేశం ఇచ్చారు. సభలో ఆయన హిందీలో మాట్లాడుతూ, ఒక్కసారిగా ఇంగ్లీష్‌కి మారిపోయారు. ప్రపంచవ్యాప్తంగా తన వార్నింగ్ అర్థమయ్యేలా ఇంగ్లీష్‌లో హెచ్చరికలు పంపారు. "బీహార్ నేల నుండి, నేను ప్రపంచానికి చెబుతున్నాను, భారతదేశం ప్రతి ఉగ్రవాదిని మరియు వారి వెనుక ఉన్నవారిని గుర్తించి మరీ శిక్షిస్తాం." అని ఆయన అన్నారు. ఈ దాడి పాకిస్తాన్ ప్రమేయంతో జరిగిందని భారత్ విశ్వసిస్తోంది. " మేము ఈ ఉగ్రవాదుల్ని ప్రపంచం చివర వరకు వెంబడిస్తాము. భారతదేశ స్ఫూర్తిని ఎప్పటికీ విచ్ఛిన్నం చేయలేరు. మొత్తం దేశం దృఢంగా ఉంది. మానవత్వాన్ని విశ్వసించే ప్రతీ ఒక్కరూ మాతో ఉన్నారు" అని ప్రధాని అన్నారు. "చాలా స్పష్టంగా చెప్పాలంటే, ఈ ఉగ్రవాదులు, దాడికి కుట్ర పన్నని వారు ఉహించలేని విధంగా శిక్షస్తాము" అని ప్రధాని వార్నింగ్ ఇచ్చారు. అయితే, హిందీలో మాట్లాడుతున్న ప్రధాని, ఈ వార్నింగ్ ఇచ్చే సమయంలో ఇంగ్లీష్‌లో ప్రసంగించారు. ప్రపంచానికి అర్థం అయ్యేలా తాము ఏం చేయబోతున్నామనేది వారికి తెలిసేందుకే, ప్రధాని నేరుగా ఇంగ్లీష్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ దాడిని ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో ఖండించాయి. అమెరికా, రష్యా అధినేతలు ప్రధాని మోడీని ఫోన్ చేసి సంతాపం వ్యక్తం చేశారు. సౌదీ అరేబియా, చైనా, జపాన్, ఆస్ట్రేలియా, ఇటలీ, ఇజ్రాయిల్ అన్ని దేశాలు పహల్గామ్ దాడిని తీవ్రంగా ఖండించాయి. ఈ సమయంలో భారత్ వెంటే తాము ఉంటామని చెప్పాయి. ఇప్పటికే, పాకిస్తాన్ టార్గెట్‌గా భారత్ దౌత్యపరంగా దాడులు మొదలుపెట్టింది. "సింధు జలాల ఒప్పందం" రద్దుతో పాటు, బోర్డర్‌ని క్లో జ్ చేసింది.

## పంచాయితీ డబ్బులు పంచాయితీకే ఖర్చు పెట్టాలి..

మొదటి పేజి తరువాయి

పహల్గామ్ ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని మౌనం ప్రకటించి సభను ప్రారంభించిన పవన్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాలు భారతదేశానికి పట్టుకొమ్మలు.. గ్రామాలే స్వయంప్రతిపత్తి కల వ్యవస్థలుగా ఏర్పడాలి.. పల్లెల అభివృద్ధి చాలా కీలకం.. కక్ష సాధించం ఎవరిమీదా.. పంచాయితీ డబ్బులు పంచాయితీకే ఖర్చు పెట్టాలని స్పష్టం చేశారు.. సీఎం చంద్రబాబు నాయకత్వ మీద నమ్మకంతో డబ్బులు ఇవ్వకపోయినా పనులు చేసిన కాంట్రాక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు.. ఫైనాన్షియల్ ప్లానింగ్ లో కొంత కొరత ఉంది.. అందువల్లే నిధుల విడుదల ఆలస్యం అయింది అన్నారు. ఇక, పంచాయితీరాజ్ లో గతంలో బదిలీలు నుంచీ ప్రతీదానికీ డబ్బులు%ఔ% నేను పని చేసేవాళ్ళని, సమర్ధతని, ఇంటెగ్రిటీ ఉన్న అధికారులను వెతికి పట్టుకోమని చెప్పాను అన్నారు పవన్ కల్యాణ్.. గత ఐదేళ్ళలో జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం లాంటి సందర్భం చూడలేదు.. ఏ పార్టీ గ్రామంలో ఉన్నా గ్రామం గ్రామమే.. పార్టీలకు అతీతంగా పంచాయితీకి గౌరవం ఇచ్చాం.. పంచాయితీలను నిర్లక్ష్యం కాకుండా చూశాం.. ఉపాధి హామీ పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తూ సోషల్ ఆడిట్ చేశాం అన్నారు.. ఉపాధి కూలీ అనే పదం మార్చి నరేగా శ్రామికులు లేదా గ్రామ వికాస శ్రామికులు అనే పదం వాడాలని సూచించారు. కూలీ అని బ్రిటీషర్స్ తెచ్చిన తక్కువ చేసి చూసే పదం.. కూలీ అనద్దు.. శ్రామికుడు అనండి.. గ్రామ సభల ద్వారా ప్రజల అవసరాలను గుర్తించి పనులు చేశాం.. 1005 కోట్లతో 601 ప్రాంతాలకు 1069 కిలోమీట్ల రోడ్లను అడవితల్లి బాటగా ఆమోదించాం.. రాష్ట్రీయ గ్రామస్వరాజ్ అభియాన్ ర్యాంకింగ్స్ లో 24 ర్యాంకు నుంచీ 2వ స్థానానికి మన రాష్ట్రాన్ని తీసుకొచ్చాం అని వెల్లడించారు.. కలప మొక్కల పెంపకం చేయాలనే ప్రణాళిక చేశాం.. కలపను దిగుమతి చేసుకునేవిధానం మార్చి ఆదాయ వనరుగా, వాతావరణ పరిస్థితులు సరిగా ఉండేలా కలపను పెంచాలని చూస్తున్నాం అన్నారు పవన్ కల్యాణ్.. కలప పెంపకం ద్వారా 20 వేల కోట్ల రూపాయల ఖర్చు తగ్గుతుందన్న ఆయన.. స్థానిక సంస్థలను స్థానిక ప్రభుత్వాలుగా మార్చడం కోసం పని చేస్తున్నాం.. రైల్వేకోడూరు ప్రాంతంలో ఒక గ్రామానికి అసలు రెవెన్యూ భూమి లేదు అని గుర్తించాం.. పంచాయితీల భూములు, ఆస్తులపై ఆడిట్ జరగాలి.. ఈ విషయంలో ఎలాంటి రాజకీయ ఒత్తిడులు వచ్చినా నేను చూసుకుంటాను అన్నారు.. కాశ్మీర్ లో అయినా ఎక్కడ ఏం జరిగినా గ్రామాలు కూడా పట్టించుకోవాలి.. గ్రామాలు జాతీయ సమగ్రతకు పట్టుకొమ్మలు కావాలి.. 13326 పంపచాయితీలలో జాతీయ సమగ్రతా ప్రాంగణం.. జాతీయ సమగ్రతా స్థూపం ఉండాలని స్పష్టం చేశారు.. ఇక, కాశ్మీర్ లో మరణించిన వారి అంత్యక్రియలకు వెళ్తున్నాను.. కావలి, విశాఖకు వెళ్లనున్నట్టు వెల్లడించారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..

## మరో ఎన్నికల హామీ అమలు - వారి ఖాతాల్లో నిధుల జమ..!!

మొదటి పేజి తరువాయి

కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా ఈ నెల 26వ తేదీ నుంచి మత్స్యకార భరోసాను సీఎం చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం నుంచి శ్రీకారం చుట్టనున్నారు. మత్స్యకారులకు చేపల వేట నిషేధ సమయంలో ఇచ్చే భృతిని స్వయంగా సీఎం అందజేయనున్నారు. రూ.20 వేలు భృతి ఇస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు హామీ ఇచ్చారు. బుడగట్లపాలెం వెళ్లనున్న సీఎం మత్స్యకారులకు భృతిని అందజేసి వారితో ముఖాముఖి నిర్వహించనున్నారు.

26న ఖాతాల్లో జమ

మత్స్యకారులతో ప్రజావేదిక నిర్వహణతో పాటు పార్టీ నేతలతోనూ సీఎం చంద్రబాబు సమావేశం కానున్నారు. రొయ్యలు, చేపలు గుడ్లు పెట్టి సంతానోత్పత్తి చేస్తాయి. ఇందుకు 2 నెలల సమయం పడుతుంది. తద్వారా ఇవి మత్స్యకారుల ఉపాధికి దారి చూపుతాయి. ఈ కారణంతోనే ఏటా చేపల నిషేధం అమలులో ఉంటుంది. ఈ సమయంలో మర, ఇంజిన్ బోట్లు వేటకు దూరంగా ఉండాలి. కర్ర తెప్పలకు ఎలాంటి ఆంక్షలు ఉండవు. మత్స్యకారలు నిబంధనలు అతిక్రమించకుండా అధికార యంత్రాంగం పర్యవేక్షణ చేస్తుంది. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు 15 ఏళ్ల కిందటి వరకు బియ్యం ఇచ్చేవారు. ఆ తర్వాత నగదు అందిస్తూ వస్తున్నారు. అందులో భాగంగాఅర్హత కలిగిన వారికి మత్స్యకార భరోసా కింద రూ.20 వేల చొప్పున ఇవ్వనున్నట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పుడు అమలు చేస్తోంది.

## దేశ ఐక్యత, సమగ్రత కోసం కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది

మొదటి పేజి తరువాయి

పర్యాటకులుకు బాధితుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ.. సమావేశం ప్రారంభంలో మౌనం పాటించి..మృతులకు నివాళులు అర్పించారు. అలాగే ఉగ్రదాడి నుంచి పర్యాటకులను కాపాడే ప్రయత్నం చేసి ప్రాణాలు కోల్పోయిన స్థానిక పోనీవాలా, గైడ్‌లు, అలాగే దాడిలో ప్రాణాలు కోల్పోయిన భారత నౌకాదళ అధికారి లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్, ఎయిర్ ఫోర్స్ కార్పొరల్ తాగే హైల్యాంగ్‌లకు ప్రత్యేకంగా నివాళులు అర్పించారు.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ డిమాండ్లు..

ఉగ్రవాదుల దాడి గురించి చర్చించడానికి, తదుపరి చర్యలను రూపొందించడానికి అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కోరారు. కాగా ఇప్పటికే కేంద్ర ఈ రోజు సాయంత్రం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చింది. పహల్గామ్‌లో మూడంచెల భద్రత ఉన్నప్పటికీ దాడి జరగడం భద్రతా లోపాలు కనిపిస్తున్నాయని కాంగ్రెస్ ఆరోపించింది. ఈ లోపాలపై సమగ్ర విచారణ జరపాలని CWC డిమాండ్ చేసింది. ఇంటెలిజెన్స్ ఏజెన్సీల నుంచి "హాట్ సమ్మర్" హెచ్చరికలు వచ్చినప్పటికీ, వాటిని పట్టించుకోకపోవడం దాడికి కారణమని CWC ఆరోపించింది. అలాగే కాంగ్రెస్ పార్టీ ఈ దాడిని పాకిస్తాన్ స్పాన్సర్ చేసిన చర్యగా చెప్పింది.. దాడిలో హిందువులను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా భారత్‌లో ఉద్రిక్తతలు రెచ్చగొట్టే కుట్రగా భావించింది. ఈ దాడికి వ్యతిరేకంగా.. ఉగ్రవాద నిర్మూలన లో కేంద్ర ప్రభుత్వానికి పూర్తి సహకారం అందిస్తామని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం కాంగ్రెస్ ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని ఈ సందర్భంగా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే స్పష్టం చేశారు.

## కశ్మీర్‌లో చిక్కుకున్న తెలంగాణ పర్యాటకులు..హెల్ప్ లైన్ నెంబర్లు ఏర్పాటు

మొదటి పేజి తరువాయి

వెళ్లిన వారు అక్కడే చిక్కుకున్నారు. ముఖ్యంగా మంచు విపరీతంగా కురు స్తుండటంతో.. కొద్ది రోజుల క్రితం క్లౌడ్ బరస్ట్ కారణంగా ప్రధాన మార్గాలు కొట్టుకుపోవడంతో పర్యటకులు అక్కడే చిక్కుకుని పోయారు. అయితే తాజా పరిస్థితులతో వేలాది మంది టూరిస్టులు తమ పర్యటనలు రద్దు చేసుకొని అక్కడినుంచి వెళ్లిపోయేందుకు సిద్ధం అయ్యారు. అయితే రవాణా వ్యవస్థ అందుబాటులోకి రాకపోవడంతో.. వారంతా బిక్కుబిక్కుమంటూ రోజులు వెళ్లదీస్తున్నారు. కశ్మీర్‌లో చిక్కుకున్న వారిలో తెలంగాణ ప్రజలు కూడా ఉండ టంతో అప్రమత్తమైన ప్రభుత్వం.. హెల్ప్ లైన్ నెంబర్లు ఏర్పాటు చేసింది. వారిని స్వస్థలాలకు రప్పించేందుకు చర్యలు చేపడుతున్నామని ఈ మేరకు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఇందుకోసం ఢిల్లీలోని తెలంగాణ భవన్ అధికారులు, కేంద్ర ఏజెన్సీలతో నిత్యం సంప్రదింపులు జరుపుతున్నారని తెలిపారు. అలగే.. జమ్ము కశ్మీర్‌లో ప్రయాణించిన పర్యాటకుల వివరాలు వెంటనే అందించాలని అన్ని టూర్ ఆపరేటర్లు, ట్రావెల్ ఏజెంట్లకు మంత్రి జూపల్లి ఆదేశాలు జారీ చేశారు. అలాగే కశ్మీర్ పర్యటనకు వెళ్లిన వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్లకి కాల్ చేసి సహాయం తీసుకొవాలని మంత్రి కోరారు. ప్రభుత్వం ఏర్పాటు హెల్ప్ లైన్ నంబర్లు - 9440816071, 9010659333, 040 - 23450368

## తెలంగాణ ప్రజలకు బిగ్ అలర్ట్.. రెండు రోజులు బయటికి రావద్దు!

మొదటి పేజి తరువాయి

7 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కొమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ ఏడు జిల్లాల్లో 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. రెడ్ అలర్ట్ ఇచ్చిన ఏడు జిల్లాలు మినహా మిగిలిన జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ అయ్యింది. ఇక ఇవాళ, రేపు ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా వడగాల్పులు వీచే అవకాశముందని పేర్కొంది. చాలా జిల్లాల్లో రాత్రిపూట వేడి వాతావరణం మరింత ఎక్కువగా ఉండనుందని తెలిపింది. ఉదయం 10 నుంచి 4 గంటల వరకు ప్రజలు బయటకు రాకుంటే మంచిదని సూచించింది. అత్యవసరం ఉంటేనే ప్రజలు మధ్యాహ్నం బయటకు రావాలంది. రైతులు, కూలీలకు వడదెబ్బ ప్రభావం ఉండే ఛాన్స్ ఉందని జాగ్రత్తలు పాటించాలని స్పష్టం చేసింది. అలాగే శుక్ర, శనివారాల్లో కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే వీలుందని పేర్కొంది. గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశముందని వెల్లడించింది.

## హైదరాబాద్ ఓల్డ్ సిటీలో స్లీపర్ సెల్స్.. తెలంగాణ బీజేపీ సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

ఎంఐఎం పార్టీ గతంలో బీఆర్ఎస్ తో ప్రస్తుతం కాంగ్రెస్ తో స్నేహం చేస్తంది. దీంతో అక్రమ వలసదారుల విషయంలో పోలీసులు నిస్సహాయ స్థితిలో ఉన్నట్లు కనబడుతోందన్నారు. ఇవాళ నాంపల్లిలోని బీజేపీ స్టేట్ ఆఫీస్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. ఎంఐఎంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల రాజకీయ మైత్రి ప్రజల ప్రాణాలను పణంగా పెట్టేలా ఉండొద్దని అన్నారు. పహెల్గాం ఉగ్రదాడి ఘటన దేశాన్ని కుదిపేసిందని, పర్యాటకులను ఎంచుకుని మరీ కాల్పులు జరిపినట్లు తెలుస్తోందన్నారు. ఈ దాడి విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రాథమికంగా కొన్ని కఠిన నిర్ణయాలు ప్రకటించిందని అయితే మరింత కఠవుగా వ్యవహరించాలని దేశప్రజలు కోరుతున్నారన్నారు. ఉగ్రవాదాన్ని ప్రేరేపించిన సంస్థలు, వ్యక్తులు, పొరుగున ఉన్న దేశాలు తప్పకుండా మూల్యం చెల్లించేలే చేయాలని దేశ ప్రజలు భావిస్తున్నారన్నారు.

ఏం సాధించారని బీఆర్ఎస్ ఉత్సవాలు?:

బీఆర్ఎస్ పార్టీ ఏం సాధించిందని రజతోత్సవ వేడుకలు జరుపుకోవాలనుకుంటోందని ప్రభాకర్ ప్రశ్నించారు. నాడు అధికారంలో నేడు ప్రతిపక్షంలో అన్ని రకాలుగా విఫలమైన బీఆర్ఎస్ పార్టీకి ఈ ఉత్సవాలు జరుపుకునే అవకాశం, అర్హత లేదన్నారు. బీఆర్ఎస్ లో యువరాజు, యువరాణి మాత్రమే ఉన్నట్లుగా గత పదేళ్ల పాలనలో అందరికీ అర్థమైందన్నారు. టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చి జాతీయ పార్టీగా ప్రకటించుకుని తమ వైఫల్యాన్ని చూపించుకున్నారని విమర్శించారు. ప్రతిపక్ష నాయకుడు శాసనసభకు హాజరుకాకుండా ఫెయిలయ్యారన్నారు. 4 కోట్ల మంది తెలంగాణ ప్రజల కోసం ఏర్పాటైందని చెప్పుకున్న పార్టీ కేవలం నలుగురికే పరిమితమై విఫలమైందన్నారు. అసలు బీఆర్ఎస్ పార్టీ ఎవరి కోసం ఉత్సవాలు జరుపుకోవాలనుకుంటోంది? యువరాజుకు పట్టం కట్టాలనా? లేక యువరాణికి పట్టం కట్టాలనా? అని ప్రశ్నించారు. ఈ యువరాణి, యువరాజు అనేక కుంభకోణాల్లో కూరుకుపోయారని ఎద్దేవా చేశారు. ప్రతి కుంభకోణంలో బీఆర్ఎస్ పాత్రే ఉన్నదని ధ్వజమెత్తారు. ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించడంలో కూడా గులాబీ పార్టీ ఘోరంగా విఫలమైందన్నారు. అధికారంలో ఉన్న సమయంలో తెలంగాణను అన్ని రంగాల్లో పునర్ నిర్మిస్తామని పదేపదే మాట్లాడిన బీఆర్ఎస్ నాయకులు కేవలం కుటుంబ నిర్మాణమే జరుపుకున్నారని ధ్వజమెత్తారు. సిల్వర్ జూబ్లీ వేడుకల తర్వాత సేనాధిపతి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చి విఫలమైన కేసీఆర్ ఇక ఆ పార్టీకి వీఆర్ఎస్ ఇస్తే మంచిదని సెటైర్ వేశారు.

## పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు తెలంగాణ ప్రభుత్వం సంతాపం

మొదటి పేజి తరువాయి

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బుధవారం రాత్రి తెలంగాణకు తిరిగి వచ్చారు. అనంతరం గురువారం ఉదయం హైదరాబాద్ లోని కమాండ్ కంట్రోల్ కార్యాలయం లో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు డిప్యూటీ సీఎం భట్టి, కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, అందుబాటులో ఉన్న ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ.. పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండించారు. అలాగే ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన మృతులకు సంతాపం గా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం కశ్మీర్ లో చిక్కుకున్న తెలంగాణ పౌరులను సేఫ్‌గా తీసుకురావడంపై అధికారులతో చర్చించినట్లు తెలుస్తోంది.

## దోర్నాల శ్రీశైలం ఘాట్ రోడ్డు లో టూరిస్ట్ ల బస్సు బ్రేక్ ఫెయిల్



నంద్యాల జిల్లా/ శ్రీశైలం(**ఏపీ టుడే న్యూస్):** ప్రకాశం జిల్లా దోర్నాల శ్రీశైలం ఘాట్ రోడ్డు లోని చిన్నారుట్ల వద్ద కర్నాటక కు చెందిన టూరిస్ట్ ల బస్సు బ్రేక్ ఫెయిల్ కావడంతో పక్కనే ఉన్న కొండ ను ఢీ కొట్టింది.. దీంతో బస్సు డ్రైవర్ కు తీవ్ర గాయాలు కాగా..బస్సు లోని పది మంది యాత్రికులు గాయపడ్డారు.బస్సు కొండ ను వేగంగా ఢీ కొట్టడంతో ముందు భాగం నుజ్జు నుజ్జు కగా.. ముందు టైర్లు బస్సు నుండి విడిపోయాయి. కర్నాటక నుండి ప్రముఖ ఆలయాల దర్శనార్థం కోసం బయలు దేరిన ఈ యాత్రికులు, శ్రీశైలం మల్లన్న స్వామి దర్శనం కోసం వెళుతుండగా వారి బస్సు ప్రమాదానికి గురైనది.గాయపడిన వారిని 108 వాహనాల ద్వారా సుండిపెంట లోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.. డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాద సమయంలో బస్సు లో 45 మంది యాత్రికులు ఉన్నారు..పెను ప్రమాదం జరిగిన ప్రాణా ప్రాయం తప్పడం తో యాత్రికులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఉగ్రవాదుల కాల్పుల వెనుక పాకిస్తాన్ కుట్ర

### హిందూ ముస్లింల పేరిట మారణ హోమం సృష్టించేందుకు పన్నాగం.



### పిసిసి డెలిగేట్ దాసరి చింతలయ్య.

నంద్యాల జిల్లా నంద్యాల బ్యూరో.(**ఏపీ టుడే న్యూస్):** భారత పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిగిన ఘటనలో దాని వెనుక పాకిస్తాన్ హస్తము ఉందని పిసిసి డెలిగేట్ దాసరి చింతలయ్య తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాశ్మీర్ లో జరిగినటువంటి టెర్రరిస్ట్ దాడిలో దాదాపు 30 మంది యాత్రికులు మరణించడం చాలా బాధాకరం అని అన్నారు. గత 5రోజుల క్రితమే పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ మునీర్ పాకిస్తాన్ ఓవర్సీస్ సమ్మెట్ స్టేట్ మెంట్ చూస్తే భారతదేశాన్ని ఏ విదంగా అస్థిరపర్చాలని కుట్ర కనబడుతుందన్నారు. హిందువులు, ముస్లింలు కలిసి ఉండలేరు అని పాకిస్తాన్ లో అన్న మాటలను ఈరోజు కాశ్మీర్ లో టెర్రరిస్ట్ దాడుల ద్వారా రుజువుచేయాలని చూస్తున్నారన్నారు. కాబట్టి భారతదేశ ప్రజలందరు ఖండించాల్సిన అవసరం వచ్చిందన్నారు. "బటేంగే తో కటేంగే" అనేది ఇవాలా నిజం అని యాత్రికులను ఏ మతం అని అడిగి మరి చంపడం ద్వారా హిందూ ముస్లింల మధ్య ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని కుట్ర కనబడుతుందన్నారు. కాబట్టి పాకిస్తాన్ లాంటి శక్తులు మన దేశాన్ని మతాల పేరు మీద విభజించాలని చూస్తున్నారు అన్నారు మృతుల కుటుంబాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాల అండగా నిలబడాలని ఉగ్రవాదం పోరుపై యావత్ భారతదేశం కలిసికట్టుగా పోరాల్సిన అవసరం ఉందని, భవిష్యత్తులో ఇలాంటి ఘటన జరగకుండా, అమాయక ప్రజల ప్రాణాలు కోల్పోకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.

### పదవ తరగతి ఫలితాల్లో అధిక శాతం ఉత్తీర్ణతతో

## 17వ స్థానంలో నిలిపిన నంద్యాల జిల్లా

### డి ఈ ఓ జనార్ధన్ రెడ్డి ని సన్మానించి ప్రైవేటు సంస్థల ఆర్ టి ఈ (12)1 సి ఆన్లైన్ పోర్టల్ రిజిస్ట్రేషన్ సమస్యల పరిష్కారానికై వినతి పత్రం సమర్పించిన ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్( ఏ పి పి ఎస్ ఎ)



నంద్యాల జిల్లా నంద్యాల రూరల్ రిపోర్టర్.(**ఏపీ టుడే న్యూస్):** 2025 సంవత్సర 10వ తరగతి ఫలితాలను ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 23వ తేదీన విడుదల చేశారు ఈ ఫలితాల్లో నంద్యాల జిల్లా గత సంవత్సరాల కంటే ఈ సంవత్సరమే అధిక శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో17వ స్థానంలో నిలిచింది. ఈ శుభ సందర్భంగా నంద్యాల జిల్లా ఏపీ పి ఎస్ ఏ సంఘ సభ్యులు అందరూ కలిసి మన నంద్యాల ప్రస్తుత డీ.ఈ.వో శ్రీ పి. జనార్ధన రెడ్డి ని గౌరవపూర్వకంగా కలిసి వారిని సన్మానించారు. ఈ సందర్భంలోనే ప్రైవేటు విద్యాసంస్థల సమస్యలైన ఆన్లైన్ ఓటర్ రిగార్డింగ్ 12(1) సి ఆర్.టి.ఈ. అడ్మిషన్ల స్కూల్స్ రిజిస్ట్రేషన్ ఆన్ ఆన్లైన్ పోర్టల్ సంబంధించి ఖచ్చితమైన ఫీజులపై వివరణ వంటి విషయాల సవరణపై సమయం ఇవ్వవలసినదిగా కోరుతూ ఎంజెఎఫ్. లయన్. ఎం. జి. వి. శ్రీరవీంద్రనాథ్(జిల్లా ప్రెసిడెంట్ ఏపీపీఎస్ఏ), శ్రీ దండే.దస్తగిరి (రీజినల్ ప్రెసిడెంట్ ఏపీపీఎస్ఎ), బాలచంద్రుడు (టౌన్ ప్రెసిడెంట్ ఏపీపీఎస్ఎ), పడకండ్ల సుబ్రహ్మణ్యం, రసూల్ ఆజాద్, సి. ఆరిఫ్ హుస్సేన్, కిరణ్ ఆనంద్ తదితర ప్రముఖులు కలిసి విజ్ఞప్తి పత్రాన్ని డీఈవో కి అందజేయడం జరిగింది.

## ఉపాధి కూలీలకు అరకొర బిల్లులు మంజూరు చేస్తే ఎలా?



నంద్యాల జిల్లా/ బండి ఆత్మకూరు (**ఏపీ టుడే న్యూస్):** జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న ఉపాధి కూలీలకు అరకొర బిల్లులను మంజూరు చేస్తే ఎలా అంటూ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రశ్నించింది. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పెద్దదేవలాపురం గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలను వ్యవసాయ కార్మిక సంఘం పరిశీలించింది. సందర్భంగా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి నరసింహ నాయక్ జిల్లా ఉపాధ్యక్షుడు దేవిడ్లు మాట్లాడుతూ జనవరి 20 నుండి ఏప్రిల్ 24 తారీకు వరకు 9 వారాల బిల్లులు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 11 నుండి 14 వరకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని జిల్లా వ్యాప్తంగా జీపు జాత ద్వారా ఉపాధి కూలీల దగ్గరికి వెళ్లి వారి స్థితిగతులను తెలుసుకోవడం జరిగిందని అన్నారు. ఏప్రిల్ 15న కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేయడం వల్ల మూడు వారాల కూలీలను ఉపాధి హామీ అకౌంట్లో జమ చేయడం అన్యాయమని అన్నారు. ఇప్పటికైనా పెండింగ్లో ఉన్న తొమ్మిది వారాల బిల్లులను వెంటనే ఇవ్వాలని ఉపాధి హామీ పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించాలని పరిమితులు ఇవ్వాలని మేటీలకు తక్షణమే పారి తోషికం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో ప్రమాదవశాత్తు మరణించిన వారికి ఉపాధి కూలీలకు కేంద్ర ప్రభుత్వం కల్పించి మరణించిన ప్రతికూలికి 25లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఐదు కిలోమీటర్లు దాటితే ప్రయాణం ఖర్చులను ఇవ్వాలని అన్నారు. రెండు పూటలా ఫోటో సిస్టమును రద్దు చేయాలని వారం వారం కొలతలు కొలిచి ప్లేస్ ఇవ్వాలని అన్నారు. కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని గ్రామాలలో ఉపాధి పనులు కల్పించి ఉపాధి హామీ అధికారులు పని ప్రదేశాలకు వెళ్లి తనిఖీలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్లు ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని ఈ విషయంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘం విచారం వ్యక్తం చేసింది

## సుభాన్ కు డాక్టరేట్ ప్రధానం



నంద్యాల జిల్లా/ మహానంది(**ఏపీ టుడే న్యూస్):** మహానంది మండలం అబ్బిపురం గ్రామానికి చెందిన కంచి సుభాన్ కు గౌరవ డాక్టరేట్ లభించింది. గురువారం ఆయన మాట్లాడుతూ.. ఈయన గణిత శాస్త్రంలో ఫ్లూయిడ్ డైనమిక్స్ లో,వివిధ ప్రవాహ గతిశీలతలతో మాగ్నెటోహైడ్రో డైనమిక్ నాన్-న్యూటోనియన్ ద్రవ ప్రవాహం యొక్క ఉష్ణ, ద్రవ్యరాశి బదిలీ లక్షణాలు అనే అంశంపై, అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో గణిత విభాగంలో పని చేస్తున్న అధ్యాపకులు డాక్టర్. గద్దల ప్రభాకర్ రావు, శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ లో గణిత విభాగ అధిపతి ప్రొఫెసర్ జి. శోభలత పర్యవేక్షణలో పరిశోధన చేశారని తెలిపారు.ఆయన రాసిన పరిశోధన పత్రాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రచురితం అయ్యాయన్నారు. దీంతో శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రధానం చేశారని తెలిపారు.ఇతను బేతంచర్ల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు గణిత విభాగంలో సీనియర్ అధ్యాపకుడుగా పనిచేయుచున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జి. శైలేంద్ర కుమార్, సహ అధ్యాపకులు జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు, తమడపల్లి వైస్ సర్పంచ్ ప్రతాపరెడ్డి, మహానంది దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యులు బండి హేమలత, స్నేహితులు కంచి సుభాన్ అభినందనలు తెలియజేశారు.

# జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా

## ఇరువురు కార్యదర్శులకు సన్మానం



నంద్యాల జిల్లా /బండి ఆత్మకూరు(**ఏపీ టుడే న్యూస్):** జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బండి ఆత్మకూరు మండలంలో పనిచేస్తున్న ఇరువురు పంచాయతీ కార్యదర్శులను ఘనంగా సన్మానించి సత్కరించారు. నారాయణపురం గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యామల కుమారిని, బండి ఆత్మకూరు సచివాలయం రెండులో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న చక్రధర్ ను గ్రామ విస్తరణ అధికారి రామకృష్ణ వేణి జాతీయ ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ వసుధ మండల పరిషత్ కార్యాలయం ఏవో శ్యామల తో పాటు తోటి సిబ్బంది ఇరువురు కార్యదర్శులను సన్మానించారు. అంతకుముందు జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని తొలిసారి విశిష్ట సేవ సత్కారం అందుకున్న తొలి కార్యదర్శులు శ్యామల కుమారి చక్రధర్ లు కావడం గమనార్హం. పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టం చేసేందుకు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఈ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని నిర్వహిస్తూ ఉన్నారు స్థానిక పాలన వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించడంలో పంచాయతీరాజ్ వ్యవస్థలు కీలకంగా వ్యవహరిస్తాయి. గ్రామాభివృద్ధిని ప్రోత్సహించడంలో సామాజిక సాధికారత లో వీటి పాత్రను ప్రజలకు తెలియజేయడం దీని ముఖ్య ఉద్దేశం. భారత రాజ్యాంగంలో 40వ నిబంధన పంచాయతీరాజ్ సంస్థలు ఏర్పాటు చేయాలని పేర్కొంటూ ఉంది. పీవీ నరసింహారావు ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజ్యాంగ భద్రత కల్పించే విషయంలో 13వ రాజ్యాంగ సవరణ బిల్లును 1991 సెప్టెంబర్ 16న పార్లమెంటులో ప్రవేశపెట్టింది 1992 డిసెంబర్ 22న దీనికి ఆమోదం లభించింది ఈ బిల్లుకు దేశంలోని 17 రాష్ట్రాల శాసనసభలు అంగీకారం తెలిపాయి ఈ బిల్లు పోయేపాటి రాష్ట్రపతి శంకర్దాదా శర్మ 1893 ఏప్రిల్ 20న ఆమోద ముద్ర వేయడంతో 73వ రాజ్యాంగ సవరణ చట్టం 1992 గా మారి 1993 ఏప్రిల్ 24 నుంచి అమలులోకి వచ్చింది దీని పురస్కరించుకొని ఏప్రిల్ 24న జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకోవడంలో నాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం 2010లో నిర్ణయం తీసుకుంది ఆ ప్రకారంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తూ ఉన్నారు.

# న్యాయ శాఖ మంత్రి ఫరూక్,మంత్రి కుమారుడు ఫీరోజ్, అనుచరులతో కోట్ల రూపాయలకు అవినీతికి పాల్పడ్డారంటూ ఆ నోటిఫికేషన్ రద్దు చేయాలని సిఐటియు డిమాండ్...

### బేవరైజస్ హమాలి కార్మికుల జీవితాలతో చెలగాటమాడితే సిఐటియు గా ఆందోళన తీవ్రతరం చేస్తాం.





నంద్యాల జిల్లా నంద్యాల బ్యూరో.(**ఏపీ టుడే న్యూస్):** ఐ ఎం ఎల్ ఎల్ డిపోలో పని చేస్తున్న కార్మికుల కడుపు గొట్టాలని, రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి ఫరూక్ అధికారం ఉంది కదా అని జిల్లా అధికారులను అడ్డుపెట్టుకుని ఇంటర్వ్యూలు లేకుండా ఒక్కొక్కరి నుండి డబ్బులు దండుకొని కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిన న్యాయ శాఖ మంత్రి ఫరూక్, తమ అనుచరుల తో చేస్తున్న ఆగడాలను సిఐటియు గా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, రాజకీయ జోక్యాన్ని వెంటనే విరమించుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి, ఏసు రత్నం, ఏ. నాగరాజు, పట్టణ అధ్యక్షులు దర్శనం. లక్ష్మణ్,జిల్లా కార్యదర్శి వెన్న బాలవెంకట్, బేవరేజెస్ హమాలి యూనియన్(సీఐటీయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం మదన్ మోహన్ డిమాండ్ చేశారు . ముందుగా ఆంధ్రప్రదేశ్ బేవరేజెస్ కార్పొరేషన్ ఫ్యాక్టరీ ఎదుట ఆందోళన నిర్వహించి డిఎం కి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. అనంతరం సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఐ. ఎం.ఎల్ డిపో లో అక్రమంగా 36 మంది మంత్రి ఫరూక్ ,ఆయన కుమారుడు ఎన్ ఎం డి పిరోజ్,ఆయన ప్రదాన అనుచరుడు మిద్దె పెద్ద హుసేని అవినీతికి పాల్పడినట్లు వారు విమర్శలు చేశారు. గత వైసిపి ప్రభుత్వ హాయంలో ఉన్న



కార్మికులకు ఇక్కడ పని లేక పోవడంతో స్థానిక మాజీ శాసనసభ్యులు రవిచంద్ర కిషోర్ రెడ్డి ,పాణ్యం మాజీ శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి తమ అనుచరులను చేర్చుకోవాలని పంపిస్తే అక్కడ పనిచేసే కార్మికులు పని తక్కువ గా ఉందని అదనంగా మరో 36 మందిని పనిలోకి తీసుకుంటే మా కుటుంబాలు రోడ్డున పడతాయని చెప్పడంతో వాళ్లు అక్కడి నుంచి వెళ్లి ఏలాంటి ప్రెజర్ చేయలేదు , రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా హమాలీలు పనిచేస్తుంటే పని ఎక్కువైనప్పుడు అదనంగా కార్మికులు కావాల్సి వస్తే అక్కడ ఉన్నటువంటి మేస్త్రి కార్మికులు నిర్ణయం తీసుకొని అదనంగా తీసుకున్న అవకాశం ఉంటుంది. కానీ వాటికి భిన్నంగా ఇప్పుడున్న టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు కాకముందుకే ఇటువంటి పెద్ద ఎత్తున కోట్ల రూపాయలకు అవినీతికి పాల్పడడం కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నామని, అధికారులపై ఒత్తిడి తెచ్చి చేర్పిస్తున్నారని ఆరోపించారు. అధికారులు నోటిఫికేషన్ ఇచ్చి ఎలాంటి ఇంటర్వ్యూలు, ఎంపిక చేయకుండా కేవలం మంత్రి ఇచ్చిన పేర్లనే ఎంపిక చేసినట్లు చూపించారాని అలా ఏ పద్ధతి అందులో ఎక్కువ శాతం నాన్ లోకల్ వాళ్లు ఉన్నారన్నారు. 40 సంవత్సరాలు పై బడిన వారిని తీసుకోవద్దని చెప్పుతూనే ప్రస్తుతం తీసుకున్న వారిలో 40 ఏళ్ల పైబడిన వారిని కూడా తీసుకున్నారని వారు వివరించారు. న్యాయం చేయాల్సిన న్యాయ శాఖా మంత్రి ఫరూక్ అన్యాయం చేస్తే ఎలా రాష్ట్రంలో ఎవరికి అన్యాయం జరిగినా న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత ఉందని, అలా కాకుండా తమ నియోజకవర్గంలోనే తనే అన్యాయం చేయాలని చూస్తే ఎలా అని ప్రశ్నించారు. అన్యాయమే పరమావదిగా ఉంటే అన్యాయ శాఖ మంత్రిగా చరిత్రలో నిలిచిపోతారని, బేవరేజస్ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 36 మంది కాకుండా పనికి తగ్గట్టుగా హమాలీలను తీసుకోవాలని డిమాండ్ చేశారు.మద్యం అమ్మకాల్లో గత వైసీపీ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని సిట్ అధికారులతో విచారణ జరిపించి జైళ్లలో పెడుతున్నారే మరీ కూటమి ప్రభుత్వం వచ్చిన పది నెలల కాలంలోనే కోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతుంటే స్పందించకపోవడం ఏమిటి ? దీంట్లో సీఎం చంద్రబాబు నాయుడు కి, కొల్లు రవీంద్ర కి వాటాలను పంపించాల్సి వస్తుందని లో ఐ ఎం ఎల్ డిపో లో కార్మికుల నియామకాల్లో జరిగిన అవినీతిపైన ఎందుకు ప్రభుత్వం స్పందించడం లేదని వారు ప్రశ్నించారు. ఈ విషయం పై సీఎం చంద్రబాబు నాయుడు స్పందించాలని వారు కోరారు. కార్మికులు పనిలో చేరిన తర్వాత కూటమిలో మిగిలిన పార్టీలకు జనసేన, బిజెపి పార్టీలకు కూడా ఎంతో కొంత డబ్బులు ముట్ట చెప్పాల్సి ఇవ్వాల్సి ఉంటుందని అన్నింటికీ సిద్ధంగా ఉండాలని కార్మికుల కు చెప్పినట్లు ప్రచారం జరుగుతుందని అన్నారు. కార్మికులకు అన్యాయం జరుగుతుంటే సిఐటియుగా చూస్తూ ఊరుకోబోమని, ఈ విషయంలో బేవరేజెస్ హమాలీ కార్మికులకు న్యాయం జరిగేంత వరకు జిల్లా వ్యాప్త ఉద్యమాలకు సిద్ధమై పోరాడుతామని,అదే విధంగా ఇప్పటికే అప్లై చేసి మోసపోయిన కార్మికులకు న్యాయం జరిగేంత వరకు కూడా అండగా నిలబడతామని, అవసరమైతే అన్ని రాజకీయపార్టీలను, ప్రజాసంఘాలను, మేధావులను సమీకరించి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కార్మికులను చేర్పిస్తూ ఇప్పటికే10 -15 -20 సంవత్సరాలుగా కార్మికుల కడుపు కొడుతున్నారని ఆరోపించారు.స్థానిక న్యాయశాఖ మంత్రి ఫరూక్ జిల్లా అధికారులతో ఒక కమిటీ వేయించి అందులో జిల్లా జాయింట్ కలెక్టర్ చైర్మన్ గా ఉంటూ డిఆర్ఓ,ఆర్డిఓ , అసిస్టెంట్ లేబర్ కమిషనర్, డిఎం అండ్ హెచ్ ఓ మరియు డిపో మేనేజర్ కమిటీ సభ్యులుగా నోటిఫికేషన్ విడుదల చేశారు. నోటిఫికేషన్ విడుదల చేసిన అనంతరం దాదాపు 170 మంది ఎలాంటి పని లేని కార్మికులు నిరుద్యోగులు అప్లై చేసుకున్నారని ఎలాంటి ఇంటర్వ్యూలు లేకుండా అనుచరులు 36 మంది కార్మికుల వద్ద 3 లక్షల 50 వేల రూపాయలు నుండి 4లక్షల 50 వేల రూపాయలు వసూలు చేసి కోటి రూపాయలకు పైగా అవినీతికి పాల్పడి ఐఎంఎల్ కంపెనీలో ఎక్కిస్తున్నారన్నారు. మిగిలిన 140 మంది అప్లై చేసుకున్న కార్మికుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.రాష్ట్ర

### డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో

## ముగ్గురికి రూ 30 వేల జరిమానా... ఎస్సై వరప్రసాద్.



నంద్యాల జిల్లా/రుద్రవరం. (**ఏపీ టుడే న్యూస్):** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురికి రూ 30 వేల రూపాయలు జడ్జి జరిమానా విధించినట్లు ఎస్సై వరప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మద్యం సేవిస్తూ వాహనాలు నడుపుతున్న బండి ఆత్మకూరు గ్రామానికి చెందిన రమేష్, ఆలమూరు గ్రామానికి చెందిన నారాయణ, వెంకట బాబు అనే వారిని ఆళ్లగడ్డలోని కోర్టులో జె ఎం ఎఫ్ సి జడ్జి ఎదుట హాజరు పరచగా ఒక్కొక్కరికి రూ 10 వేల రూపాయలను జరిమనగా విధించారన్నారు. వాహనాలు నడుపుతూ మద్యం సేవిస్తే కేసులో నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని ఎస్సై తెలిపారు. కావున మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా భూమా శోభ నాగిరెడ్డి వర్ధంతి వేడుకలు



నంద్యాల జిల్లా/రుద్రవరం. (ఏపీ టుడే న్యూస్): దివంగత నేత శోభ నాగిరెడ్డి 11వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం మండల కేంద్రం రుద్రవరంలోని అమ్మవారు శాల 4 రోడ్ల కూడలిలో శోభనాగిరెడ్డి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భూమా శోభా నాగిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి టిడిపి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఎల్.వి రంగయ్య, సీనియర్ నాయకులు పోలా గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి అల్లడి చంద్రశేఖర్, నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి,కొమ్మలపాటి రాజారావు, నాయకులు లక్ష్మీకాంత్ యాదవ్, సింగతల మధుసూదన్ రెడ్డి, టి లింగం దిన్నె శివ, వెలగలపల్లి రామయ్య, పాములేటి, ఆనంద్, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బంది పెట్టవద్దు

### ల్యాండ్స్ రికార్డు ఏడి జయరాజు



నంద్యాల జిల్లా /బండి ఆత్మకూరు(**ఏపీ టుడే న్యూస్):** రైతుల భూములకు సంబంధించి రీ సర్వే విషయంలో వారిని ఇబ్బంది పెట్టవద్దని జిల్లా సర్వే మరియు ల్యాండ్ రికార్డు ఏడి జయరాజు గ్రామ సర్వేయర్లను హెచ్చరించారు. గురువారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమల కాలువ గ్రామంలో ఫారెస్ట్ సరిహద్దులను నిర్ణయించే విషయంలో గ్రామంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడి జయరాజు మాట్లాడుతూ రైతుల భూములను రి సర్వే నిర్వహించే సమయంలో వారికి ముందుగా నోటీసులు ఇవ్వాలని సర్వేలకు సూచించారు. కొందరు సర్వేయర్లు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లుగా తమ దృష్టికి వచ్చిందని గ్రామ సర్వేయర్ల పనితీరు సక్రమంగా లేదని వారు పద్ధతులను మార్చుకోకపోతే శాఖ పరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రీ సర్వేకు సంబంధించి తనిఖీ చేసి త్వరగా పూర్తిచేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.అనంతరం ఫారెస్ట్ సరిహద్దులు ఆక్రమణలకు సంబంధించి ఫారెస్ట్ అధికారులతో ఏడి చర్చించారు. సమావేశంలో మండల తాసిల్దార్ పద్మావతమ్మ, ఐఓ కృష్ణకుమార్, డిఐఓ రవీంద్ర పాల్, మండల సర్వేయర్ పర్వీన్,రీసర్వే కి సంబంధించి గ్రామ సర్వే బృందం గ్రామ రెవెన్యూ కార్యదర్శిలు పాల్గొన్నారు

# రహదారి ప్రమాదాల నియంత్రణకు సత్వర చర్యలు చేపట్టండి

## జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్.



నంద్యాల జిల్లా నంద్యాల బ్యూరో.**(ఏపీ టుడే న్యూస్):** రహదారి ప్రమాదాల నివారణ కోసం సత్వర చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రహదారుల భద్రత సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో నంద్యాల ఎస్పీ మంద జవాలి అల్ఫోన్స్, ఆర్అండ్‌బీ ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, ఆత్మకూరు డిఎస్పీ రామాంజనేయులు, ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్, నంద్యాల మున్సిపల్ కమీషనర్ నిరంజన్ రెడ్డి, ఎన్హెచ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాల నివారణ కోసం సత్వర చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత జిల్లా రహదారి భద్రతా సమావేశంలోనే నంద్యాల జిల్లా నేషనల్ హైవే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ లో బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించినప్పటికీ ఇంకా పూర్తి చేయలేదని... వాటిని త్వరితగతిన ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని నంద్యాల మున్సిపల్ కమీషనర్ ను జెసి ఆదేశించారు. ఆర్ అండ్ బి శాఖ ఏర్పాటు చేయాల్సిన స్పీడ్ బ్రేకర్స్, మున్సిపల్




పరిధిలో ఏర్పాటు చేయాల్సిన విద్యుత్ వెలుగుల ఏర్పాటు పనులు, నేషనల్ హైవే పరిధిలో అవసరమై గుర్తించిన ప్రదేశాల్లో బ్యారేడ్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఎన్హెచ్ 40 చాబోలు సమీపంలో ప్రమాదాల నివారణ కోసం బ్యారేడ్స్ ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. అలాగే శాంతిరాం ఆసుపత్రి దగ్గర కూడా బ్యారేడ్స్ తో పాటు ఇల్యూమినేషన్ లైట్స్ ఏర్పాటు చేయాలన్నారు. రైతునగరం రోడ్డు వైపు ఉన్న పాట్ హోల్స్ అన్నిటిని క్లియర్ చేసామని ఆర్ అండ్ బీ ఎస్ఈ జాయింట్ కలెక్టర్ కు వివరించారు. అహోబిలం బైపాస్ రోడ్డు నుండి నంద్యాలకు వచ్చే వాహదారులు ఆపోజిట్ దారిలో రావడం వల్ల ప్రమాదాలకు గురయ్యే అవకాశం వుందని వాటి నివారణ కోసం సి-కర్వ్ బ్లాక్స్ ఏర్పాటు చేయాలని, చిన్నకందుకూరు రోడ్డు దగ్గర కూడా సర్వీసు రోడ్డులో వెళ్లకుండా ఆపోజిట్ దారిలో వెళ్తున్నారని, అదే విధంగా చాగలమర్రి గ్రామం మద్దూరుమెట్ట దగ్గర కూడా వాహనదారులు సర్వీసు రోడ్డులో వెళ్లకుండా ఆపోజిట్ రావడం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆళ్లగడ్డ డిఎస్పీ వివరించగా క్షేత్ర స్థాయి పరిశీలించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎన్హెచ్ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా కుల్లూరు రాస్తా దగ్గర ఒక్కవైపు మాత్రమే స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేశారని ఇంకొక వైపు కూడా స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని, ఆల్ఫా కాలేజ్ దగ్గర ఆర్టీసీ బస్సులు సూచించిన ప్రదేశంలో నిలబడేలా చూడాలని ఆళ్లగడ్డ డిఎస్పీ జాయింట్ కలెక్టర్ ను కోరారు. జిల్లాలో మొత్తం 23 బ్లాక్ స్పాట్స్ ఉన్నాయని అందులో 11 పూర్తి కాగా, ఇంకా 12 పెండింగ్ ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. డోన్ మండలం ఉంగరాలగుండ్ల దారిలో రైలింగ్ పెండింగ్ ఉందని అందువల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఎన్హెచ్ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. రహదారి ప్రమాదాలు జరిగినప్పుడు గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చేలా ఐరాడ్ తో సమన్వయం చేసుకోవాలన్నారు. డోన్ ఎన్హెచ్ 40 ప్రాంతంలో ప్రమాదాల నివారణ కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని డోన్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కోరారు. హిట్ అండ్ రన్ కేసుల వివరాలను ఎప్పటికపుడు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వందేమార్ట్ పార్కింగ్ స్థలంలో ఇతర వస్తువులు ఉంచడం వల్ల పార్కింగ్ కు ఇబ్బంది అవుతుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని, నూనెపల్లె జంక్షన్ నుండి అయ్యలూరు మిట్ట వరకు మెరుగైన విద్యుత్ సరఫరా లేవని వాటిని ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నంద్యాల మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. ఆర్ అండ్ బీ రోడ్ల మీద మార్కింగ్స్ వేయాలని, కొన్ని ప్రాంతాల్లో డస్ట్ బిన్స్ రోడ్డు మీద పెడుతున్నారని వాటికి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. నగరంలోకి హెవీ లోడ్ వాహనలు ఏ సమయంలో రావాలి అనే బోర్డులు ఏర్పాటు చేయాలని, అదే విధంగా తర్థూరు, నాగలూటి ప్రాంతంలో అప్రోచ్ రోడ్డుకు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని పోలీసు వారు కోరారు.

# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల బాలికల హాస్టల్ విద్యార్థులకు ఫస్ట్ ఎయిడ్, సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం




నంద్యాల జిల్లా నంద్యాల బ్యూరో.**(ఏపీ టుడే న్యూస్):** నంద్యాల పట్టణంలోని స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలోని జూనియర్ కళాశాల లో చదివే వసతి గృహంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్ పై అవగాహన కల్పించడం జరిగిందని రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు . జిల్లా బిసి సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారిని చింతామణి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఏవో డాక్టర్ భరత్ కుమార్ విచ్చేసి బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో విపత్కర పరిస్థితులలో చేయవలసిన ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్ తదితర




అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమన్నీ రెడ్ క్రాస్ జిల్లా డిఎఫ్ఓ అబ్దుస్ సమీ పర్యవేక్షించారు.

# మిట్టపల్లి మహాభారతంలో అంగరంగ వైభవంగా ద్రౌపతి కళ్యాణోత్సవం. ఆలయ ధర్మకర్త జి. దేవానంద రెడ్డి



చిత్తూరు జిల్లా/ బంగారుపాళ్యం ఏప్రిల్ 24.**(ఏపీ టుడే న్యూస్):** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం సంక్రాంతి పల్లి పంచాయతీ మిట్టపల్లి గ్రామం నందు శ్రీ శ్రీ శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల వారి దేవాలయం లో గత ఐదు రోజులుగా అంగరంగ వైభవంగా మహాభారతం జరుగుతున్నది. ఇంకను ఆరు



రోజులు జరగాల్సి ఉంది. ఇందులో భాగంగా గుండ్ల కట్టమంచి,నల్ల సిద్ధనపల్లి, మహాసముద్రం, కొత్త గొల్లపల్లి, కుమ్మరపల్లి, మోర్ధానపల్లి గ్రామాల వారు కలసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించుచున్నారు. ఈ మహాభారతానికి హరికథ గాన కోకిల, నాట్య మయూరి నవరసాభినయ హరికథ గాయని అయిన గీతాంజలి ప్రతిరోజు 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు హరికథ భక్తులకు ఇంపుగా చెపుచున్నది.ఇదే కార్యక్రమంలో భాగంగా ద్రౌపతి కళ్యాణోత్సవం గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమై, టి.జయంతి మోహన్, టి. ఉష భూపతి వారి చేతుల మీదుగా కళ్యాణోత్సవం జరుపబడింది. చుట్టుపక్కల గ్రామాల్లోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ద్రౌపతి కళ్యాణాన్ని తిలకించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు సుమారు 500 మందికి పెట్టడం జరిగింది.కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త జి. దేవానంద రెడ్డి, రామయ్య టిడిపి యువ నాయకుడు హరి, సంక్రాంతి పల్లి సర్పంచ్ రమేష్,సురేంద్ర నాయుడు, పెరుమాళ్, టి. మోహన్,భాస్కర్,చంద్రశేఖర్ రెడ్డి,కన్నయ్య యాదవ్,నాగరాజు మండడి, గ్రామస్తులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బంగారుపాలెం డిసిసి బ్యాంక్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమం



చిత్తూరు జిల్లా/ బంగారుపాలెం ఏప్రిల్ 24. **(ఏపీ టుడే న్యూస్):** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం చంద్రశేఖరపురం పిఎసిఎస్ ఏవో ఆఫీస్ నందు సొసైటీ పి ఐ సి ఎం బాబు, సీనియర్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు రైతులకు అవగాహన కార్యక్రమం గురువారం జరపడం జరిగినది. సొసైటీ నందు రైతులు రుణాలు ఎలా పొందాలి, వారికి సొసైటీ నుంచి ఎన్ని రకాల రుణాలు అందుబాటులో ఉన్నాయో, రుణాల కొరకు రైతులు ఎలాంటి హామీ పత్రాలు సొసైటీ వారికి సమర్పించాలి అనే విషయంపై బంగారుపాళ్యం డిసిసి బ్రాంచ్ మేనేజర్ రాజు శ్రీవాత్సవ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ ఉమా, ఏవో చిట్టిబాబు, చంద్రశేఖరపురం పిఎసిఎస్ పి ఐ సి ఎం. బాబు, బంగారుపాలెం డిసిసి బ్రాంచ్ మేనేజర్ రాజు శ్రీవత్సవ, సూపర్వైజర్ రాజశేఖర్, సీఈఓ కే. రామ్మూర్తి, సింగల్ విండో మాజీ అధ్యక్షుడు ఎం. నాగరాజు నాయుడు, శెట్టేరి పంచాయతీ సర్పంచ్ అనిల్ కుమార్, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది, రెవెన్యూ డిపార్ట్మెంట్, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

## బాల్య వివాహన నిర్మూలన: జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ కుమార్




వికారాబాద్ జిల్లా /పరిగి (ఏపీ టుడే న్యూస్): జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ (స్థానిక సంస్థలు) అధ్యక్షతన జిల్లాలో నమోదు అవుతున్న బాల్యవివాహాలు - నిర్మూలన అంశంపై ఎన్సిపిసిఆర్ ఢిల్లీ కమిషన్ సమావేశానికి హాజరై జిల్లా మాత శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, పోలీసు శాఖ మరియు కార్మిక శాఖ అధికారులతో కలిసి జిల్లాలో జరుగుతున్న బాల్యవివాహాలు నిర్మూలించడానికి చేపడుతున్న కార్యక్రమాల గురించి నివేదించారు. జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కువగా నమోదవుతున్నాయని, వాటి నిర్మూలనకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అలాగే విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని , అలాగే జిల్లాల్లో బడి మానేసిన పిల్లల పై దృష్టి సారించి తిరిగి బడిలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సి డబ్ల్యూసి చైర్ పర్సన్




వెంకటేశం, జిల్లా సంక్షేమ అధికారి జయసుధ, బి.ఆర్.బి కో ఆర్డినేటర్ కాంతారావు, డి.ఎస్.పి శ్రీనివాసరెడ్డి, డిసిపిఓ (ఇంఛార్జి) శ్రీకాంత్ , కార్మిక, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు...

# వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండండి

**చెరువులు, వాగులు, కాలువలు వంటి నీటివనరుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త వహించండి.**

**పిల్లలకు వినోదభరితమైన విజ్ఞానం పెంపొందించడంపై దృష్టి పెట్టండి.**

**ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో పగటిపూట పిల్లలను బయటకు పంపకండి.**

**తల్లిదండ్రులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచన.**



ఏలూరు, ఏప్రిల్ 24**(ఏపీ టుడే న్యూస్):** వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లల పట్ల తమ తల్లిదండ్రులు పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని అమ్మమ్మ, తాతయ్యల ఇళ్లకు పిల్లలను పంపించే ముందు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీ తెలిపారు. సహజంగానే పిల్లల్లో వాగులు, చెరువులు, కాలువలు వంటి నీటివనరుల్లో ఈత కొట్టాలనే కోరిక ఉంటుందని, నీటివనరులకు పిల్లలను దూరంగా ఉంచాలని, అవసరమైతే భద్రత ఏర్పాట్లు కలిగిన స్విమ్మింగ్ పూల్ కి తీసుకువెళ్లి పిల్లలు కోరిక తీర్చాలని ఎంపీ సూచించారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున సాధ్యమైనంత వరకు పగటిపూట పిల్లలను బయటకు పంపవద్దని, తప్పనిసరైతే వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీ పేర్కొన్నారు. వేసవి సెలవులు వృధా చేయకుండా సద్వినియోగం చేసుకునే దిశగా పిల్లలకు మార్గనిర్దేశం చేయాలని ఎంపీ తెలిపారు. వినోదంతో కూడిన విజ్ఞానం పెంపొందించడానికి పిల్లల అభీష్టం మేరకు స్పోర్ట్స్ అండ్ గేమ్స్, సంప్రదాయ నృత్యాలు, చదరంగం, స్విమ్మింగ్ వంటి వాటిలో శిక్షణ ఇప్పించాలని ఎంపీ సూచించారు. పిల్లల్లో దాగివున్న వ్యక్తిగత నైపుణ్యాలను వెలికితీసేందుకు కూడా వేసవి సెలవులు దోహదం చేస్తాయని, ఆ దిశగా తల్లిదండ్రులు దృష్టి సారించాలని ఎంపీ తెలిపారు.

### భద్రత చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు ఎంపీ లేఖ:

వేసవి సెలవుల నేపథ్యంలో చెరువులు, వాగులు, కాలువల్లో ఈత కొట్టేందుకు పిల్లలు వెళ్లే అవకాశం ఉన్నందున నీటి వనరుల వద్ద భద్రత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెట్రిసెల్విని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. ఈ మేరకు కలెక్టర్ వెట్రిసెల్వికి ఎంపీ మహేష్ కుమార్ లేఖ రాశారు. నీటి వనరుల వద్ద సచివాలయ సిబ్బంది, గ్రామస్థాయిలో పనిచేసే ఉద్యోగులకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని లేఖలో పేర్కొన్నారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల సేవలు వినియోగించుకోవాలని ఎంపీ సూచించారు.

# ప్రజల శ్రేయస్సు కోసమే భూభారతి చట్టం

## - రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ముఖ్యఅతిథిగా రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హాజరు కాగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధ్యక్షతన సమావేశం జరిగింది**



వికారాబాద్ జిల్లా/ పరిగి (ఏపీ టుడే న్యూస్): భూమి అంటే ఆదాయాన్ని ఇచ్చే వనరే కాదు అది సమాజంలో ఆత్మ గౌరవాన్ని ఇచ్చేదని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

### ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ...

రైతుల శ్రేయస్సు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. భూ భారతి చట్టంతో రైతులతో పాటుగా భూములను కొనుగోలు చేసే వారందరికీ మేలు జరుగుతుందన్నారు. కొత్త చట్టం ద్వారా వారసత్వ, ప్రభుత్వ , అటవీ , సాగునీటి శాఖ, అసైన్డ్ భూమి, దేవాదాయశాఖ భూమూల అనేది స్పష్టంగా తెలుస్తుందని స్పీకర్ తెలిపారు. గా తెలుస్తుంది. భూములు కొనుగోలు చేసే వారు మోసపోకుండా జాగ్రత్తగా ఉంటారని అన్నారు. రైతులకు మేలు చేసే విదంగా క్షేత్ర స్థాయిలో అందరి అభిప్రాయాలను తీసుకుని పకడ్బందీగా భూ భారతి చట్టాన్ని రూపొందించాలని స్పీకర్ సూచించారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజల ప్రయోజనాలు ముఖ్యంమని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో



ఇలాంటి మంచి ప్రయత్నం లేదు. వ్యాపారస్తులు, దళారులకు కొమ్ముకాసే విదంగా నలుగురు పెద్దలు ఏసీ రూమ్ లో కూర్చోని ధరణి అనే భూతాన్ని రూపొందించాలని ఆయన అన్నారు. వేలాది ఎకరాల దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల భూములను లాక్కున్నారని, ధరణి తో సమస్యలు పెరిగాయని, ఎక్కడ చూసినా చిక్కుముడులతో కూడుకుందని ఆయన అన్నారు. ధరణి కారణంగా ఎంతోమంది రైతులు, కొనుగోలు చేసిన మధ్య తరగతి ప్రజలు ఆత్మహత్యలు చేసుకొని దుస్థితికి తీసుకొచ్చారని ఆయన ఆరోపించారు. ధరణి లో ఉన్న లోపాలను గుర్తించిన రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తానని హామీ ఇచ్చి, అన్న మాటకు కట్టుబడి మాటను నిలబెట్టుకుని ఇప్పుడు రైతుల మేలు కోసం భూ భారతిని తెచ్చారని తెలిపారు. రైతు బిడ్డకు మాత్రమే రైతుల కష్టాలు రైతు బిడ్డకు మాత్రమే తెలుస్తుందని ఆయన అన్నారు. భూ భారతి అమలుతో రైతులతో పాటుగా భూమి ఉన్న వారందరికీ మేలు జరుగుతుందని, భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్పీకర్ తెలిపారు. భూమికి సంబంధించిన సమస్త సమాచారం అందుబాటులో ఉంటుందని భూముల అమ్మకాలు, కొనుగోలు సులభంగా జరుగుతాయని తెలిపారు . అమాయకులైన రైతులు మోసపోకుండా భూ భారతి అండగా ఉంటుందని, భూ భారతితో మీ భూములకు వంద శాతం భద్రత ఉంటుందని ఆయన అన్నారు. సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్యలు భూ భారతితో పరిష్కారమవుతాయని, మీ భూముల సమస్యల పరిష్కారానికి ఎవ్వరి దగ్గర పైరవీలకు పోవాల్సిన అవసరం లేదని ఆయన రైతులకు సూచించారు. భూ భారతి పోర్టల్ లో అన్ని రకాల ఆప్షన్లు ఉన్నాయని, సామాన్యులకు కూడా అర్థమయ్యే విదంగా సరళంగా డిజైన్ చేయడం జరిగిందని, రెవెన్యూ అధికారులు మీకు అందుబాటులో ఉంటూ సహాయం చేస్తారన్నారు . రెవెన్యూ అధికారులను కోరేది ఒక్కటే క్షేత్ర స్థాయిలో విచారణ చేసి అసలైన పట్టాదారులకే పట్టా పాస్ పుస్తకాలను ఇవ్వాలని సూచించారు. అన్నదాతల మేలు కోసం తెచ్చిన భూ భారతి చట్టాన్ని అధికారులు సక్రమంగా అమలు చేయాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం రైతుల ప్రభుత్వం. ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలో రైతుల కోసం 54 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని, దేశ చరిత్రలో మొదటి సారిగా 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణాలను మాఫీ చేసిందని స్పీకర్ తెలిపారు. సన్న రకం వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నారని ఆయన అన్నారు. సన్న బియ్యం పంపిణీతో రాష్ట్ర ప్రభుత్వం మీద అదనంగా 2 వేల 858 కోట్లు భారం పడినా పేదలు కడుపునిండా అన్నం తింటారనే మానవత్వంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ మాట్లాడుతూ... ప్రజలు ఎలాంటి భూ సమస్యలున్నప్పటికీ కోర్టులను ఆశ్రయించకుండా సమస్యలు పరిష్కరించే వెసులుబాటును భూభారతి చట్టం తీసుకువచ్చిందని అన్నారు. భూ సమస్యల సత్వర పరిష్కారానికి ఈ చట్టం ఎంతగానో దోదపడుతుందని ఆయన అన్నారు. రిజిస్ట్రేషన్, సాదా బైనమా, సీలింగ్, అసైన్మెంట్ , వారసత్వ భూముల పరిష్కారంతోపాటు మార్పులు చేసుకునే అవకాశం భూ భారతి లో ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. అవగాహన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, డిసిఎంఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్డీఓ వాసుచంద్ర, తహసిల్దార్ లక్ష్మీ నారాయణ, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# రహదారుల పనులు చేపడుతాం

### - రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా / పరిగి (ఏపీ టుడే న్యూస్): జిల్లాలో అధిక నిధులు మంజూరు చేసి రహదారుల పనులను చేపడుద్దామని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం వికారాబాద్ మండలం మదన్ పల్లి దగ్గర 4.45 కోట్ల కొత్త గడి నుండి బంటు వారం వరకు చేపట్టే పునర్నిర్మాణ పనులకు స్పీకర్ శంకుస్థాపన చేశారు. తదనంతరం కోటి 81 లక్షల వ్యయంతో అనంతగిరి గుట్ట నంది విగ్రహం వరకు నిర్మించిన సీసీ రోడ్డును స్పీకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ... ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మెరుగైన రవాణా సౌకర్య వసతులు కల్పించేందుకు ఎన్ని నిధులైన వెచ్చిస్తామన్నారు. రవాణా ముఖ్యమైన రవాణా రహదారులతో పాటు తోపాటు గ్రామాల్లో సీసీ రోడ్ల ఏర్పాట్లకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని స్పీకర్ తెలిపారు. అనంతరం అటవీ శాఖ అతిథి గృహ ఆవరణలో మూడు కోట్ల వ్యయంతో నిర్మాణాలు చేపడుతున్న 4 కాటేజ్ లను స్పీకర్ పరిశీలించారు. ఇందులో భాగంగా అనంతగిరిగుట్ట రహదారిలో స్పీకర్ చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, డీసీఎంఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో వినయ్ కుమార్ లు పాల్గొన్నారు.





## స్వచ్ఛ ఆంధ్ర (గ్రామీణ) కార్యక్రమాల అమలులో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్న

### అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

### మంగళగిరిలో నిర్వహించిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం - 2025 కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అందుకున్న జిల్లా కలెక్టర్



అనంతపురం, ఏప్రిల్ 24(**ఏపీ టుడే న్యూస్**): - స్వచ్ఛ ఆంధ్ర (గ్రామీణ) కార్యక్రమాల అమలులో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డును అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అందుకున్నారు. గురువారం అమరావతి పరిధిలోని మంగళగిరిలో ఉన్న సీకే కన్వెన్షన్ హాల్ లో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం - 2025 కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అందుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఓడిఎఫ్ ప్లస్ కింద స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో పూర్తిస్థాయి నిర్వహించి అన్నింటినీ ఓడిఎఫ్ ప్లస్ మోడల్ గ్రామాలుగా తీర్చిదిద్దడం జరిగింది. స్వచ్ఛ ఆంధ్ర (గ్రామీణ) కార్యక్రమాల నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు అనంతపురం జిల్లా కలెక్టర్ కు రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డును బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. ఈ మేరకు గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అనంతపురం జిల్లా కలెక్టర్ ఉత్తమ అవార్డును అందుకున్నారు. అదేవిధంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్.చేతన్ కూడా ఉత్తమ అవార్డును అందుకున్నారు.

## పహల్గాం టెర్రర్ దాడులకు నిరసనగా కొత్తపేట నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల కొవ్వొత్తుల శాంతియుత ర్యాలీ




డా. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట (ఏప్రిల్ 24)(**ఏపీ టుడే న్యూస్**): జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన హత్యాకాండను ఖండిస్తూ.. అసువులు బాసిన పర్యాటకుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆశిస్తూ కొత్తపేట నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, స్థానికులతో కలిసి గురువారం సాయంత్రం రావులపాలెంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక కళా వెంకట్రావు సెంటర్ నుంచి జాతీయ రహదారి, రింగ్ రోడ్డుల మీదుగా శాంతి ర్యాలీ నిర్వహించి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన పర్యాటకుల ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ భారతదేశానికి తలమానికంగా నిలిచే కాశ్మీర్ లో రక్తపాతం సృష్టించిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని కోరారు.

## వైఎస్ఆర్సిపి కార్యకర్తలను పరామర్శించిన పూతలపట్టు మాజీ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్



చిత్తూరు జిల్లా/ బంగారుపాళ్యం ఏప్రిల్ 24.(**ఏపీ టుడే న్యూస్**): చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం కాటప్ప గారి పల్లి పంచాయతీ ఎగువ ఎద్దుల వారి పల్లె హెచ్ డబ్ల్యు కు చెందిన వైయస్సార్సీపి కార్యకర్తలు శ్రావణ్ కుమార్ అతని భార్య స్వాతిని, అదే గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు పి. గోవిందస్వామి, ఇతని భార్య నాగరాజమ్మ ఇతని కుమారుడు రంజిత్ కుమార్ లు గురువారం ఉదయం 9 గంటల 45 నిమిషములకు శ్రావణ్ కుమార్ కుటుంబం పై రాళ్లతో దాడి చేసి వారిని గాయపరచడం జరిగింది. ఈ ఘటనలో శ్రావణ్ కుమార్ కు తలకు బలమైన గాయం తగిలి బంగారుపాలెం ప్రభుత్వ ఆసుపత్రిలో ఐదు కుట్లు వేయడం జరిగింది. తదుపరి చికిత్స నిమిత్తం అతనిని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేశారు. ఈ ఘటనలో అతని భార్య స్వాతికి స్వల్ప గాయాలైనట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల కాలంలో వీరిపై, వేరే వైఎస్ఆర్సిపి కుటుంబాలపై గతంలో కూడా ఇలాంటి దాడులకు పాల్పడి వీరిపై కేసులు ఉన్నట్లు తెలిపారు. వీరిని పరామర్శించడానికి బంగారు ప్రభుత్వ ఆసుపత్రికి వైయస్సార్సీపి పార్టీ పూతలపట్టు మాజీ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్, మండల కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి,మండల యువత అధ్యక్షుడు గజేంద్ర, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, మండల బిసి నాయకులు పి.కరుణాకర్, బి.సుధాకర్, విద్యార్థి విభాగ అధ్యక్షులు శైలేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# అందరికీ ఆన్ లైన్ ఉచిత డీఎస్సీ కోచింగ్

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- ఆన్ లైన్ ఉచిత డీస్సీ కోచింగ్ ప్రారంభించిన మంత్రి
- ఆచార్య యాప్ తో అభ్యర్థులకు కోచింగ్
- 24 గంటలూ యాప్ ఓపెన్ చేయొచ్చు...
- యాప్ లో మెటీరియల్లు, నిష్ణాతుల బోధనలు, పాత డీఎస్సీ క్వశ్చన్ పేపర్లు లభ్యం : మంత్రి సవిత



కృష్ణ జిల్లా/అమరావతి, ఏప్రిల్ 24(**ఏపీ టుడే న్యూస్**): బీసీ స్టడీ సర్కిల్ ద్వారా బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు, ఎస్సీ, ఎస్టీ డీఎస్సీ అభ్యర్థులందరికీ ఆన్ లైన్ ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ అందివ్వనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఇందుకోసం శ్యామ్ ఇన్ స్టిట్యూట్ ఆచార్య యాప్ రూపొందించామని, ఈ యాప్ ద్వారా 24 గంటల పాటు ఉచిత శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్ లో ఆన్ లైన్ ఉచిత డీఎస్సీ కోచింగ్ ను మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఇచ్చిన మాటను సీఎం చంద్రబాబునాయుడు నెరవేర్చుతూ, 16,347 టీచర్ పోస్టుల భర్తీకి ఇటీవలే నోటిఫికేషన్ విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ నిర్వహణ ఫైల్ పై మొదట సంతకం చేశారన్నారు. డీఎస్సీ ద్వారా అత్యధిక ఉపాధ్యాయ పోస్టులు బీసీ అభ్యర్థులే సాధించాలన్నది లక్ష్యంతో బీసీ సంక్షేమ శాఖ ద్వారా ఉచిత కోచింగ్ సెంటర్లు ప్రారంభించామన్నారు. 26 జిల్లాల్లోనూ బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు నిర్వహించామన్నారు. ఈ కేంద్రాల ద్వారా బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు, ఎస్సీ, ఎస్టీ డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందజేశామన్నారు. ఈ శిక్షణా కాలంలో నెలకు రూ.1500ల స్టయిఫండ్ తో పాటు మరో రూ.1000ల పుస్తకాల కొనుగోలుకు అందజేశామన్నారు.

### ఆన్ లైన్ కోచింగ్ కు అందరూ అర్హులే...

ఆఫ్ లైన్ లో కోచింగ్ కు పొందలేని గృహిణులు, సుదూర ప్రాంతవాసులు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో చిన్న చిన్న ఉద్యోగాలు చేసే వారితో ఆర్థికంగా ఉన్న వెనుకబడిన వారికి లబ్ధి కలిగే ఆన్ లైన్ కోచింగ్ ప్రారంభించినట్లు మంత్రి సవిత తెలిపారు. దరఖాస్తు చేసుకున్న బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులందరికీ ఉచిత కోచింగ్ అందజేస్తామన్నారు. ప్రస్తుతం 3,189 మంది దరఖాస్తులొచ్చాయన్నారు. ఇంకెంతమందైనా దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఆన్ లైన్ ద్వారా డీఎస్సీ ఉచిత కోచింగ్ అందజేస్తామన్నారు.

### ఆచార్య యాప్ ద్వారా కోచింగ్

కాకినాడకు చెందిన శ్యామ్ ఇన్ స్టిట్యూట్ ద్వారా ఆన్ లైన్ డీస్సీ కోచింగ్ ఇవ్వనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఇందుకోసం శ్యామ్ ఇన్ స్టిట్యూట్ ఆచార్య పేరుతో యాప్ రూపొందించారన్నారు. ఈ 24 గంటలూ పనిచేయడంతో పాటు అభ్యర్థులు రోజులు ఎన్ని పర్యాయాలైనా యాప్ ను ఓపెన్ చేసేలా రూపొందించామన్నారు. ఈ యాప్ లో నిష్ణాతులైన అధ్యాపకుల బోధనలు, అన్ని సబ్జెక్టులకు చెందిన మెటీరియల్లు, పాత డీఎస్సీ క్వశ్చన్ పేపర్లు అందుబాటులో ఉంటాయన్నారు. యాప్ చార్ట్ బాక్స్ రూపొందించామని, ఆ బాక్స్ లో సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలు తెలిపితే తక్షణమే సిబ్బంది స్పందించిన సమాధానాలు తెలుపుతారన్నారు. టెక్నికల్ సమస్యల పరిష్కారానికి సంబంధించి ప్రతి జిల్లాకు ఇద్దరిని నియమించామన్నారు. ఆఇద్దరితో వాట్సాప్ గ్రూప్ రూపొందించామని, టెక్నికల్ సమస్యలు ఆ గ్రూప్ లో చెబితే, వారు పరిష్కరిస్తారని మంత్రి సవిత వెల్లడించారు.

### ఆఫ్ లైన్ శిక్షణ పొందిన వారికీ ఆన్ లైన్ శిక్షణ

ఆన్ లైన్ డీఎస్సీ కోచింగ్ కు ఆఫ్ లైన్ ద్వారా శిక్షణ పొందిన డీఎస్సీ అభ్యర్థులే అర్హులేనని మంత్రి సవిత వెల్లడించారు. మెగా డీఎస్సీ పోస్టుల భర్తీలో అత్యధిక మంది బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు విజయం సాధించడమే లక్ష్యంగా శిక్షణ అందిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, అత్యధిక ఉపాధ్యాయ పోస్టులు సాధించాలని మంత్రి ఆకాంక్షించారు. అంతకుముందు కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్సీ అభ్యర్థులతో మంత్రి సవిత తమ సెల్ ఫోన్లలో శ్యామ్ ఇన్ స్టిట్యూట్ ఆచార్య యాప్ ను డౌన్ లోడ్ చేయించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, అడిషనల్ డైరెక్టర్ చంద్రశేఖర్ రాజు, జేడీ తునాజరాణి, శ్యామ్ ఇన్ స్టిట్యూట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే

## - పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి

### రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాలు గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరి కృషి

### పేద ప్రజలను కాంగ్రెస్ అన్ని రకాలుగా ఆదుకుంటుంది అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుంది

### ప్రతి గ్రామంలో గల్లి గల్లి లో సిసి రోడ్లు వేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే !

### చిగురాళ్లపల్లి గ్రామంలో 20 లక్షల వ్యయంతో చిన్న వాగు బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన

### గుడిపల్లి లక్ష్మి శీను దంపతుల ఇంట్లో కుటుంబ సభ్యులతో గ్రామ యువ నాయకుడు సలీం, మార్కెట్ కమిటీ చైర్మన్ భూమన్న గారి పరుశు రాం రెడ్డి గ్రామస్తులతో కలిసి సహపంతి భోజనం చేసిన పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి

### డిసిసి ఉపాధ్యక్షుడు లాల్ కృష్ణ ప్రసాద్, వర్షముని నర్సింలు ,లక్నాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ వెంకటయ్య యువ నాయకుడు సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా హాజరైన గ్రామ నాయకులు కార్యకర్తలు



వికారాబాద్ జిల్లా /పరిగి (ఏపీ టుడే న్యూస్): పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పర్య ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం పరిగి మండల పరిధిలోని చిగురాలపల్లి, గోవిందాపూర్ ,లక్నాపూర్, మిట్ట కోదూర్ ,గ్రామాలలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమంలో పాల్గొన్నారు.



చిగురాల్ పల్లి గ్రామంలో 15 లక్షల రూపాయల తో నిర్మించిన సిసి రోడ్డు లో ప్రారంభించారు. 20 లక్షల రూపాయలతో చిన్న వాగు బ్రిడ్జి నిర్మించుటకు శంకుస్థాపన చేశారు. గోవిందపూర్ గ్రామంలో 15 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. మిట్ట కోడూరు గ్రామంలో 30 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డులను ప్రారంభించారు. లక్నాపూర్ గ్రామంలో 15 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. చిగురాళ్లపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలోని గుడిపల్లి లక్ష్మీ శ్రీను దంపతుల ఇంట్లో సన్న బియ్యం బువ్వతో సహా పంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ అంబేద్కర్ ల గురించి ప్రతి గ్రామంలో ప్రజలకు అర్థమయ్యే విధంగా చెప్పవలసిన అవసరం ఉందని ప్రతి ఒక్కరు గాంధీజీ అంబేద్కర్ లా పుస్తకాలను చేతులు పట్టుకొని చదువుతూ తెలియని వారికి తెలియజేయాలని అన్నారు. ప్రభుత్వం



అమలు చేసిన సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించారు. ప్రతి గ్రామంలో అంచలంచలుగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఇప్పటికే ఈరోజు పర్యటించిన గ్రామాలలో గల్లి గల్లి లో సిసి రోడ్లు వేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఈరోజు గ్రామాలన్నీ సుందర వదనంగా మారాయని గ్రామాలలో ఏ రోడ్డు చూసినా బురద లేకుండా సిసి రోడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఇంకా అవసరం ఉన్న గ్రామాలలో కాలనీలలో కచ్చితంగా సిసి రోడ్లు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతి పేదవాడు ప్రతిరోజు సన్న బియ్యం బువ్వ తినాలని సదుద్దేశంతో ప్రతి ఇంటిలో ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఉచితంగా ఇస్తున్న ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం అని దేశంలోని తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందన్న విషయాన్ని గ్రామాలలోని ప్రజలు ప్రతి ఒక్కరు తెలుసుకో వలసిన అవసరం ఎంతైనా ఉన్నదని పేర్కొన్నారు. ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వము అండగా నిలబడుతుందని వారి కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అర్హులైన అందరికీ రేషన్ కార్డులు కూడా నూతనంగా ఇవ్వడం జరిగిందని ఇంకా అవసరం ఉన్న వారికి సైతం కచ్చితంగా రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పేద ప్రజలకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం వలన పేద ప్రజల ఆర్థిక భారం తగ్గుతుందని అదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆశయమని పేర్కొన్నారు చిగురాల్ పల్లి గ్రామంలో రైతులు తమ పొలానికి వెళ్లాలంటే చిన్న వాగు బ్రిడ్జి వలన చాలా ఇబ్బందులు ఎదుర్కొనేవారు. చిన్న వర్షం పడిందంటే చాలు బ్రిడ్జి వాగు దాటాలి. వర్షం నీటి వలన రైతులు తమ వ్యవసాయ పొలాలకు వెళ్లేవారు కాదు బ్రిడ్జి వాగు నీరు ఎన్ని రోజులు ప్రవహిస్తే అన్ని రోజులు రైతులు తమ కులాలకు వెళ్లాలంటే వీలు ఉండేది కాదు కానీ గత సంవత్సర కాలంగా రైతులు తమ వ్యవసాయ కులాలకు వెళ్లాలంటే గతంలో దానిపై కర్రలతో బ్రిడ్జి లాగా తాళ్లతో కట్టి నడిచి వెళ్లేవారు. ఈ విషయం గ్రామ నాయకుడు సలీం గ్రామ పెద్దలు అందరూ కలిసి బ్రిడ్జి బాబు గురించి నాకు పూర్తి సమాచారం ఇచ్చిన వెంటనే నిర్మాణం చేపట్టాలని అందుకు తగ్గ నిధులు ఇస్తున్నట్లు తెలియజేయడం జరిగింది. అయితే ఈరోజు బ్రిడ్జి బాబు నిర్మాణానికి 20 లక్షల నిధులు కేటాయించి శంకుస్థాపన చేయడం జరిగిందని చిగురాళ్లపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచేందుకు ఎన్ని నిధులైన కేటాయిస్తానని పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి చెప్పారు. గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను అర్ధరాత్రి అయినా శిబిరాలపల్లి గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటాను అంటూ హామీ ఇచ్చారు పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి. చిగురాల పల్లిలో అభివృద్ధి ధ్యేయంగా నిధులు కేటాయించడం




జరుగుతుందని ఈ విషయాన్ని చిగురాల్ పల్లి లో ఉన్న గ్రామ ప్రజలు అందరూ గుర్తించి మీ గ్రామంలోని ప్రతి సమస్యకు కచ్చితంగా పరిష్కరిస్తానని ఈ విషయాన్ని గుర్తించి ప్రజలు సమస్యల పరిష్కారం కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, గోవిందపురం ప్రభాకర్ రెడ్డి, గోవిందపురం కృష్ణారెడ్డి, లక్నాపురం సందీప్ రెడ్డి, లక్నాపురం పార్వతి రెడ్డి, లక్నాపురం మాజీ సర్పంచ్ వెంకటయ్య, మిట్ట కోడూరు పర్వేద అనంతరెడ్డి, పర్లేదా శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## బాధితురాలిని కాపాడిన పోలీసులకు రివార్డ్ మంజూరు



విశాఖపట్నం జిల్లా,విశాఖపట్నం, ఏప్రిల్ 24 :**(ఏపీ టుడే న్యూస్):** పి.ఎం పాలెం పోలీసు స్టేషన్ పరిధిలో ఈ నెల 02 న జరిగిన ఘటన లో తక్షణం స్పందించి బాధితురాలిని చాకచక్యంగా ఆసుపత్రికి తరలించి, సకాలంలో చికిత్స అందజేసి, బాధితురాలిని కాపాడిన పోలీసులకు ఈ రోజు టెంపుల్ ఆఫ్ లెర్నింగ్, కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రత్యేకముగా సత్కరించి , రివార్డ్ మంజూరు ఆర్డరును స్వయంగా అందజేసిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్. పి.ఎం పాలెం పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన సంఘటనలో 112 ద్వారా సమాచారం అందుకున్న కే. భాస్కర రావు, ఎస్.ఐ, ఎస్. విజయ్ కుమార్ హెచ్.సి తక్షణం సంఘటన జరిగిన ప్రదేశానికి చేరుకొని పరిస్థితులను గమనించి , అంబులెన్స్ రావడానికి మరింత సమయం అవుతుందని గ్రహించి, తక్షణం సదరు హెచ్.సి ,ఎస్.ఐ లు అక్కడ అందుబాటులో ఉన్న ద్విచక్ర వాహనంపై బాధితురాలిని సకాలంలో ఆసుపత్రికి తరలించి, చికిత్స అందజేసిన బాధితురాలిని రక్షించిన విషయం విధితమే సదరు సంఘటనలో ఉత్తమ విధులు నిర్వహించిన ఇద్దరికి సిపిగారు ప్రత్యేకముగా సత్కరించి , రివార్డ్ మంజూరు ఆర్డరును అందజేయడం జరిగినది. పి.ఎం పాలెం పోలీసు స్టేషన్ పరిధిలో మరో కేసులో కుటుంబ గొడవలు కారణముగా, ఆత్మహత్యచేసుకోవడం కోసం ప్రమాదకర పరిస్థితులలో ఉన్న వివాహిత మహిళను, రక్షించిన కేసులో మరోమారు కే.భాస్కర రావు, ఎస్.ఐ కు రివార్డ్ మంజూరు ఆర్డరును అందజేయడం జరిగినది.

## ఆటోలో 12 కేజీల గంజాయిని పట్టుకున్న కంచిలి పోలీసులు

శ్రీకాకుళం జిల్లా/కంచిలి, ఏప్రిల్ 24 :**(ఏపీ టుడే న్యూస్):** ఏప్రిల్ 24 వ తేదీన ఉదయిం 10 గంటల సమయంలో కంచిలి పోలీసు స్టేషన్ ఎస్సై నకు రాబడిన సమాచారం మేరకు కంచిలి మండలం, సొంపేట రైల్వే స్టేషన్, రైల్వే క్వార్టర్స్ దగ్గర గల రైల్వే పార్కు ముందర ఓడి 07 7975 నెంబర్ గల ఆటోలో ఒక వ్యక్తి (అనీల్ నాయక్ సన్/ఆఫ్ ములసాయి నాయక) ఎండ్రియా గ్రామం, గజపతి జిల్లా ఒడిశా రాష్ట్రం కు చెందిన వ్యక్తి ఓ బ్యాగ్ అరు ప్యాకెట్ లో 12 కేజీల గంజాయిని సదరు ఆటోలో రవాణా చేస్తు ఈ దినం 11 గంటలకు పట్టుబడగా మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి కంచిలి పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి సదురు వ్యక్తిని అరెస్ట్ చేయడం జరిగింది అని గురువారం సాయంత్రం నిర్వహించిన పత్రిక సమావేశంలో సిఐ మంగరాజు కేసు వివరాలు తెలియజేశారు.సదరు గంజాయిని సదరు వ్యక్తి బరిస్సా నుండి కంచిలి రైల్వే స్టేషన్ లో ఎవర్ గుర్తు తెలియని వ్యక్తికి అప్పగించడానికి రవాణా చేస్తూ పట్టుబడినట్లు సిఐ తెలిపారు. అతను వద్దనుండి 12 కేజీల గంజాయి, ఆటోను సెల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగింది.

### ఫలించిన గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి

## కింజరాపు అచ్చెన్నాయుడు కృషి

### హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజానీకం

### గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మంత్రి వర్యులు




అమరావతి, ఏప్రిల్ 24 **(ఏపీ టుడే న్యూస్):** వితంతువులకు జీవిత భాగస్వామి పింఛను అందించేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేసిన కృషి ఫలించింది. గత ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో రాష్ట్రంలో 89 వేల 778 మంది వితంతువులు పింఛన్లకు దూరమయ్యారు. వితంతువుల కష్టాలను చూసి చలించిన మంత్రి అచ్చెన్నాయుడు, గ్రామాల్లో పర్యటించినప్పుడు ప్రజలు మంత్రి వర్యులు దృష్టికి తీసుకొచ్చారు. వారి సమస్యలను సావధానంగా విని పరిష్కరించేందుకు కృషి చేస్తానని, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి క్యాబినెట్ సమావేశంలో చర్చించి వితంతువులకు జీవిత భాగస్వామి పింఛన్లు( పౌచ్ పింఛన్లు) అందించాలని నిర్ణయించి జీవోను విడుదల చేశారు. 01-12-2023 నుంచి 31-10-2024 మధ్యకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా 89,788 మంది వితంతువులు పింఛన్ లబ్ధికి దూరమయ్యారు. వీరికి నెలకు 4000 చొప్పున పింఛన్ అందించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం రూ. 35.91 కోట్లు నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీకాకుళం జిల్లాలో 4,623 మంది వితంతువులకు గాను 1,84,92,000 కోట్లు రూపాయలు అందజేయనున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పింఛన్ అందించకుండా విడిచిపెట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్కీమ్ 01.12.2023 నుండి 31.10.2024 వరకు గ్యాప్ పీరియడ్ కోసం 89,788 వితంతు పింఛన్లు, రూ.4,000 చొప్పున రూ.4,000 మంజూరు చేసింది.

## ఇంజరం హైస్కూల్లో టెన్త్ టాపర్లకు సత్కారం




కాకినాడ జిల్లా,తాళ్లరేవు మండలం( ఏప్రిల్24)**(ఏపీ టుడే న్యూస్):** పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించి టాపర్లుగా నిలిచిన ముగ్గురు విద్యార్థులను ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ఘనంగా సత్కరించి అభినందించారు. గురువారం ఇంజరం హైస్కూల్ ప్రాంగణంలో హెచ్ఎం కోట శ్రీధర్ ఆధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 580 మార్కులతో మండల రెండవ టాపర్గా నిలిచిన పెనుగొండ నవ్య ఆశ్రిత, 575 మార్కులు సాధించి స్కూల్ సెకండ్ గా నిలిచిన మేడిశెట్టి మంజుల, 572 మార్కులు సాధించిన మానే మనోజ్ఞ లక్ష్మిలను దుశ్శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాయుడు సునీత, గ్రామ సర్పంచ్ ముద్దన వెంకట శివరామ ప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు కోరుకొండ కిరణకుమారి, పీఎంసీ చైర్మన్ జి.వెంకటేశ్వరరావు, నాయకులు వేగేశ్న బాస్కరరాజు, ఆకెళ్ల నాగేశ్వరరావు, మోర్త భైరవమూర్తి, ఉంగరాల బూరిబాబు, వత్తుమిల్లి రామచంద్రరావు, కాట్రు వీరపండు, చేదురి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుడు కిడ్నాప్... చేదించిన పోలీసులు... నిందితునికి రిమాండ్



కాకినాడ జిల్లా,తాళ్లరేవు మండలం( ఏప్రిల్24)**(ఏపీ టుడే న్యూస్):** అప్పుగా తీసుకున్న డబ్బులు తిరిగి రాబట్టేందుకు బాలుడ్ని కిడ్నాప్ చేసి అడ్డంగా బుక్కయిన వ్యక్తీ ఉదంతమిది. కోరంగి ఎస్సై పి. సత్యన్నారాయణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని జి. వేమవరం గ్రామానికి చెందిన అయినవిల్లి కాళీకృష్ణ భగవాన్ రెండవ కుమారుడు ఫణీవర్ధన్ రెండు రోజుల క్రితం అదృశ్యమయ్యాడు. తండ్రి ఫిర్యాదు మేరకు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాల మేరకు కాకినాడ ఏఎస్పీ పాటిల్ దేవరాజ్ మనీష్ పర్యవేక్షణలో కాకినాడ రూరల్ సీఐ చైతన్యకృష్ణ, కోరంగి ఎస్సై పి.సత్యన్నారాయణల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. ఈ విచారణలో బాలుడు అదృశ్యం కాలేదని, కిడ్నాప్కు గురైనట్లుగా గుర్తించారు. బాలుడు తండ్రి కాళీకృష్ణ భగవాన్ మూడేళ్ల క్రితం చొల్లంగిపేట గ్రామానికి చెందిన కుంది అద్దాలు అనే వ్యక్తి వద్ద రూ.1.20 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. ఎన్నిసార్లు అడిగినా ఇవ్వకపోవడంతో ఆ డబ్బులు రాబట్టుకునేందుకు కాళీకృష్ణ భగవాన్ రెండవ కుమారుడైన ఫణివర్ధన న్ను కిడ్నాప్ చేసి ఉప్పాడ కొత్తపల్లి ప్రాంతంలో రెండు రోజులపాటు దాచాడు. అక్కడనుంచి బాలుడు ఫణివర్ధన ను చొల్లంగిపేటలోని తన స్వగృహానికి గురువారం తీసుకువచ్చాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు చాకచక్యంతో దాడిచేసి అతని బారినుంచి బాలున్ని కాపాడి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించారు. నిందితున్ని అరెస్ట్ చేసి కోర్టుకు తరలించగా రిమాండ్ వేసినట్లు ఎస్సై తెలిపారు.

# యానం ప్రజలపై కక్షగడతారా?

### 60 రోజుల నుంచి యానం ప్రజలు దుర్గంధం లో ఉన్నారు... పట్టనట్టు వ్యవహరించడం ప్రభుత్వానికి మంచిది కాదు... రాజకీయాలు చేయొద్దని ప్రాధేయ పడుతున్నా...



పాండిచ్చేరి యానం ( ఏప్రిల్24)**(ఏపీ టుడే న్యూస్):** యానంలో చెత్తను తొలగించాలంటూ ఎమ్మెల్యే అశోక్ ఆధ్వర్యంలో పుదుచ్చేరిలో ప్రజా నిరసనప్రదర్శన. సమస్యను పరిష్కరించకపోతే నిరాహార దీక్ష కు దిగుతా... సీఎం రంగస్వామికి స్పష్టం చేసిన ఎమ్మెల్యే అశోక్. ప్రజారోగ్యంతో రాజకీయాలు చేయడం తగదు. నాకు వేసినట్లే మీకు ఓట్లు వేశారు యానం ప్రజలు. నా మీద కోపాన్ని సామాన్య ప్రజలపై చూపించకండి.. సమస్య తీవ్రతను ఉన్నతాధికారులకు చెప్పకుండా సమస్యను గాలికి వదిలేసి ఆర్ఏవో, మున్సిపల్ కమిషనర్ సెలవులపై వెళ్ళిపోతున్నారు.. వారిని తక్షణం బదిలీ చేయండి. పుదుచ్చేరిలో ధర్నాకు దిగుతున్నట్లు తెలిసి ఇప్పుడు హుటా హుటిన కలెక్టర్ ని పంపుతారా... ఇన్ని రోజులు ఎందుకు స్పందించలేదు..? సీఎం రంగస్వామికి స్పష్టం చేసిన ఎమ్మెల్యే అశోక్...

యానాం: 60 రోజులుగా ఈ ఆనం పట్టణంలో పారిశుధ్య పనులు నిర్వహించకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడ నిలిచిపోయి





పట్టణంలో ప్రతి వీధి ఒక్కో డంపింగ్ యార్డ్ గా తయారైందని దయచేసి ప్రజల ఆరోగ్యంతో రాజకీయాలు చేయొద్దని సమస్యను పరిష్కరించకపోతే నిరాహారదీక్షకు దిగుతానని సీఎం రంగస్వామికి ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ స్పష్టం చేశారు. గురువారం ఆయన ప్రజానిరసన ప్రదర్శన చేసుకుంటూ మరి ఎమ్మెల్యే శివశంకర్ న్ తో కలిసి సీఎం రంగస్వామి కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు నెలల నుంచి యానంలో పారిశుద్ధ్య పనులు నిలిచిపోవడంతో వీధిలో దుర్గంధం వ్యాపించి ప్రజల ఆరోగ్య నికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. చెత్త నా తొలగించకుండా డంపింగ్ యార్డ్ కు స్థలాన్ని కేటాయించకుండా ప్రభుత్వం చోద్యం చూస్తుండడం దారుణమని ఇది ప్రభుత్వానికి మంచిది కాదని స్పష్టం చేశారు. సమస్యను చక్కదిద్దాల్సిన ఆర్ ఏ ఓ, ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ సమస్యను కాలయాపన చేయడానికి కోసం కావాలనే దీర్ఘకాలిక సెలవుల్లో వెళ్ళిపోతున్నారని ఇది అధికారులకు ఉండవలసినటువంటి లక్షణమా అని ప్రశ్నించారు. ప్రజలకు సేవలు అందించాల్సిన అధికారులే రాజకీయాలు చేయడం తగదని ఇలాంటి వారిని యానం నుంచి బదిలీ చేయడమే ఉత్తమమని సీఎం రంగస్వామికి స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మీకు ఎంతమంది ఓట్లు వేశారో అంతమంది నాకు ఓట్లు వేశారని అలాంటప్పుడు ఆదరించిన యానాం ప్రజలపై అంత కోపం ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. పురిచేరిలో తాను నిరసనకు దిగుతున్నట్లు ముందు రోజే సమాచారం తెలుసుకుని కలెక్టర్ ను పంపడం లో






ఆంతర్యం ఏమిటని ఇన్ని రోజులు ఎందుకు పంపలేదని ఆయన ప్రశ్నించారు. ప్రజల ఆరోగ్యాలను రాజకీయాలతో ముడిపెట్టడం తద్వారా లబ్ధి పొందాలి అనుకోవడం ప్రజా నాయకులకు తగదని స్పష్టం చేశారు. డంపింగ్ యార్డ్ సమస్యను మీకు అనుకూలంగా మలుచుకోండి మాజీ ఎమ్మెల్యే కి పేరు వచ్చిన పర్వాలేదు కానీ తనకు ప్రజల ఆరోగ్యం ముఖ్యమని డంపింగ్ యార్డ్ సమస్యను చెత్త ఎత్తివేత సమస్యను పరిష్కరించాలన్నదే తన ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో తాను మీ మీద విజయం సాధించాననే అహం తనకు లేదని రంగస్వామికి స్పష్టం చేశారు. మీపై నేను గెలిచానని యానం ప్రజలపై కక్షకట్టడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. అధికారులు ప్రజారోగ్యాన్నీ గాలికి వదిలేసి రాజకీయాలు చేస్తున్నారని మున్సిపల్ కమిషనర్ గా పిసిఎస్ అధికారిని వెయ్యాలని డిమాండ్ చేశారు. ఏదేమైనా తక్షణం జత సమస్యను పరిష్కరించాలని డంపింగ్ యార్డ్ కు స్థలాన్ని కేటాయించాలని లేనట్లయితే తాను నిరాహార దీక్ష చేయడం తధ్యమని యానం ప్రజల కోసం తన ప్రాణాన్ని సైతం పణంగా పెట్టేందుకు లెక్కచేయనని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు కుట్రలు చేస్తూ ఏదో విధంగా డంపింగ్ యార్డ్ కు స్థలం కేటాయించకుండా చెత్తను ఎత్తకుండా అధికారులకు రాంగ్ డైరెక్షన్ ఇస్తున్నారని అతను చెబుతున్నట్లు చేయడం అధికారులకు ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. యానంలో డంపింగ్ యార్డ్ సమస్యను రాజకీయం చేయడం తనకు మానసిక వేదనను కలిగిస్తున్నాయని అన్నారు. గతంలో యానం పరిపాలన అధికారిగా నిజాయితీగల ఐఏఎస్ ఆఫీసర్ పనిచేస్తుంటే అతనిని ఒకరోజులో బదిలీ చేశారని అలాంటిది విధులు నిర్వహించకుండా రాజకీయాలలో భాగమై పనిచేస్తున్న ప్రస్తుత పరిపాలన అధికారిని ఎందుకు బయలు తెలియజేయడం లేదని ప్రశ్నించారు.

### యానాంలో పర్యటించిన పుదుచ్చేరికలెక్టర్

## డంపింగ్ యార్డుకు స్థలాల పరిశీలన



పాండిచ్చేరి,యానాం(ఏప్రిల్ 24)**(ఏపీ టుడే న్యూస్):** పుదుచ్చేరి అసెంబ్లీ వద్ద స్థానిక ప్రజల ఆందోళన, ప్రదర్శన వరకు డంపింగ్ యార్డు సమస్య వెళ్లిన నేపథ్యంలో ప్రభుత్వం స్పందిచింది. గురువారం పుదుచ్చేరి



కలెక్టర్ కులుంగొత్తన్ యానాంలో పర్యటించారు. గురువారం ఉదయం రాజమహేంద్రవరం విమానాశ్రయంలో దిగిన ఆయనకు ఆర్ఏఒ మునిస్వామి తదితరులు స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గంలో యానాం విచ్చేసారు. అనంతరం చెత్త వేయడానికి డంపింగ్యార్డు కోసం వివిధ ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. కనకాలపేట, గోపాల్నగర్, కురసాంపేట, రీజెన్సీ కాలేజీ, పందుల్లంక తదితర ప్రాంతాల్లో స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది ఆయా స్థలాలు గూర్చి వివరించారు. స్థలాల పరిశీలన శుక్రవారం తుది నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఒ మునిస్వామి, పిడబ్ల్యుడి తదితరశాఖల అధికారులు పాల్గొన్నారు. 24ఎఎంపి174: డంపింగ్ యార్డు కొరకు స్థలాల పరిశీలిస్తున్న పుదుచ్చేరి కలెక్టర్ కులొంగొత్తన్

## ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ తాళ్లరేవులో కొవ్వొత్తుల ర్యాలీ




కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం ( ఏప్రిల్24)(ఏపీ టుడే న్యూస్): కాకినాడ జిల్లా తాళ్ళరేవు లో జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదుల చర్యను ఖండిస్తూ తాళ్ళరేవు తాసిల్దార్ కార్యాలయం నుండి మార్కెట్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మృతి చెందిన వారిక నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అందరూ ముక్తకంఠంతో ఉగ్రవాదులరా ఖబర్దార్ ఉగ్రవాదం నశించాలి భారత ప్రజలకు కాశ్మీర్లో రక్షణ కల్పించాలి అని నినాదాలు ఇస్తూ కొవ్వొత్తులు ర్యాలీ జరిపినారు. ఈ ర్యాలీలో వివిధ సంఘాల నాయకులు యువకులు టి.ఈశ్వరరావు వడ్డీ ఏడుకొండలు కే. వెంకటరమణ వి. రాజు బాబు జే. ప్రసాద్ బాబు వై. నూకరాజు జి. దిలీప్ కుమార్ ఆర్ వరప్రసాద్ కె ఈశ్వరి బాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడిని ఖండిస్తూ జనసేన పార్టీ, ముమ్మిడివరంలో రెండవ రోజు కొవ్వొత్తుల ర్యాలీ



అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం( ఏప్రిల్24)**(ఏపీ టుడే న్యూస్):** పహ్లాఘం ఉగ్రదాడిని ఖండిస్తూ 2 వ రోజు ముమ్మిడివరం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ముమ్మిడివరం ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఉన్న సమైక్యాంధ్ర శిబిరం నందు జమ్ము కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 25 మందిని హతమార్చడాన్ని ముమ్మిడివరం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు దుశ్చర్యను ఖండించి, శిబిరం నందు వారికి సంఘీభావం తెలుపుతూ మరియు శిబిరం నుండి బల్ల గేటు సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ చేసి సంతాపం తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరంనియోజకవర్గ జనసేనపార్టీ నాయకులుకార్యకర్తలు వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### ఎస్ ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి..



నంద్యాల జిల్లా/ మహానంది **(ఏపీ టుడే న్యూస్):** సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం అబ్బీపురం గ్రామంలో ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ..గ్రామాల్లో ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో జీవించాలనీ, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైనా సమస్య ఉంటే పోలీసుల దృష్టికి తెచ్చి, సమస్యపరిష్కరించుకోవాలన్నారు. సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎటువంటి, తెలియని లింకు లను క్లిక్ చేయవద్దని తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు ఖాతా వివరాలు అడితే చెప్పరాదని తెలిపారు.ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని,బాల్య వివాహాలు, పోక్సో కేసులు, శక్తి యాప్ తదితర విషయాలపై వివరించారు.ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ లేకుంటే ఏదైనా వాహన ప్రమాదాలు జరిగినప్పుడు, తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహానందీశ్వరుని సేవలో జడ్జి పూజలు



నంద్యాల జిల్లా/ మహానంది**(ఏపీ టుడే న్యూస్):** మహానంది పుణ్యక్షేత్రంలో నంద్యాల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్జడ్జి తంగమని గురువారం పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లకు అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రమాదవశాత్తు మొక్కజొన్న పంట దగ్ధం



నంద్యాల జిల్లా/పాణ్యం మండలం(**ఏపీ టుడే న్యూస్**): పాణ్యం మండల కేంద్రానికి చెందిన పలువురు రైతులకు చెందిన మొక్కజొన్న పంట ప్రమాదవశాత్తు దగ్ధమైంది. గ్రామానికి చెందిన రైతులు లింగమయ్య,సుబ్రహ్మణ్యం, మద్దిలేటి అనే రైతులు కౌలుకు తీసుకొని సుమారు 12 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారు.వీరి పంట పొలాల వద్ద విద్యుత్ వైర్లు కిందికి ఉన్నాయి.దీంతో గురువారం మధ్యాహ్నం ఒకదానికొకటి వైర్లు రాపిడి చెందడంతో ప్రమాదవశాత్తు కోతకు వచ్చిన మొక్కజొన్న పంటలో మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించి మంటలను అర్పే ప్రయత్నం చేశారు.అగ్నిమాపక సిబ్బంది, స్థానికులు మంటలను ఆర్పగా అప్పటికే పంట నష్టం జరిగినట్లు రైతులు తెలిపారు. సుమారు రూ.2లక్షల పంట నష్టం జరిగినట్లు రైతులు పేర్కొన్నారు.ఆర్థికంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని రైతులు, స్థానికులు కోరుతున్నారు. విషయం తెలుసుకున్న పాణ్యం తహసిల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి ఖాళీ బూడిద అయిన మొక్కజొన్న చేనును పరిశీలించారు.



### పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన

## విద్యార్థులకు నగదు ప్రోత్సాహం



నంద్యాల జిల్లా/పాణ్యం మండలం(**ఏపీ టుడే న్యూస్**): 2024-2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన మద్దూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సహాయ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ తరపున సన్నల సునీల్ కుమార్ రెడ్డి,రవీంద్రనాథ్ రెడ్డి నగదు ప్రోత్సాహం ఇచ్చి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఇందులో మద్దూరు పాఠశాలలో మొదటి మార్కులు సాధించిన విద్యార్థిని ఎల్ సునయనకు (562/600)మార్కులు రావడం జరిగింది ఈ విద్యార్థికి పదివేల రూపాయలు నగదు బహుమతిని అదేవిధంగా, 500 మార్కులు దాటిన 5 గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి 2500 నగదు బహుమతిని ఇచ్చి వారిని ప్రోత్సహించారు. అదేవిధంగా ఆ పాఠశాలలోనే లైబ్రేరియన్ గా పనిచేస్తున్న మధుసుదన్ రావు మొదటి మార్కులు సాధించిన ఎల్ సునయన అనే విద్యార్థినికి 5000,రెండవ మార్కుల సాధించిన సివి రాఘవి అనే విద్యార్థినికి 3000,మూడవ మార్కులు సాధించిన హాజీబున్నిసా విద్యార్థినికి 2000 నగదు ప్రోత్సాహ బహుమతిని ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు,గ్రామస్తులు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు విద్యార్థులకు ఆర్థిక సహకారం ఇచ్చి ప్రోత్సహించిన వారికి ధన్యవాదములు తెలియజేశారు.

### ఈజీ ఎవరిథింగ్ సెల్ ఫోన్ సర్వీస్ సెంటర్ ను

## ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్



నంద్యాల జిల్లా నంద్యాల బ్యూరో.(**ఏపీ టుడే న్యూస్**): నంద్యాల పట్టణంలోని స్థానిక శ్రీనివాస్ సెంటర్ నందు బిగ్ సి షోరూం పక్క సందులో ఏర్పాటు చేసిన ఈజీ ఎవరిథింగ్ సెల్ ఫోన్ సర్వీస్ సెంటర్ ను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఇక్కడ అన్ని రకాల మొబైల్ ఫోన్ లు తక్కువ ధరలకే రిపేరు చేయబడునని , నంద్యాలలో ఆటోమొబైల్ రంగంలో యువకులు ముందుకొచ్చి తమ ప్రతిభను చాటుకోవాలని వారికి కావలసిన సహాయ సహకారాలు తెలుగుదేశం ప్రభుత్వం చేస్తుందని గుర్తు చేశారు .



## వెదురు సాగుపై మహిళ రైతులకు శిక్షణ



నంద్యాల జిల్లా/ మహానంది(**ఏపీ టుడే న్యూస్**): మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని వెలుగు కార్యాలయంలో ఇండస్ట్రీస్ సంస్థ ఆధ్వర్యంలో వెదురు సాగు పై మహిళ రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఇండస్ట్రీస్ సంస్థ ప్రతినిధులు కుమార్,పండిట్ లు వెదురు పంట వేయడం వల్ల కలిగే లాభాలు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందే సహకారాల గురించి వివరించారు. అనంతరం నంది పల్లె గ్రామంలో వెదురు పంటను పండించడానికి పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం సురేష్, వెలుగు ఏపీఎం తిరుపాల్ రెడ్డి, సీసీలు, వి ఏ ఓ లు మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయండి

### జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్.



నంద్యాల జిల్లా నంద్యాల బ్యూరో.(**ఏపీ టుడే న్యూస్**): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి చెందితేనే దేశం అన్ని రంగాలలో అగ్రగామిగా ఉంటుందని ఈ మేరకు సంబంధిత అధికారులందరూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో 32వ జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవంలో జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ మాట్లాడుతూ 1993 ఏప్రిల్ 24న 73వ రాజ్యాంగ సవరణ బిల్లు 1992 వచ్చినందున జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటున్నారు.ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే దేశం అగ్రగామిగా నిలుస్తోందని ఇందుకు సంబంధిత అధికారులందరూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ శాఖలో పనిచేసిన ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, డి ఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, డిపిఓ జమీఉల్లా, పంచాయతీరాజ్ ఎస్ఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## పటిష్ట ఓటర్ల జాబితాను రూపొందిస్తాం

### జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్.



నంద్యాల జిల్లా నంద్యాల బ్యూరో.(**ఏపీ టుడే న్యూస్**): ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగించేందుకు నిర్వహణను మరింత పటిష్టం చేస్తామని జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ అన్నారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పటిష్టమైన ఎన్నికల జాబితా, నిర్వహణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, బీఎస్పీ తరపున కొట్టం శ్రీనివాసులు, సిపిఎం తరపున కె శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ తరపున రియాజ్ భాషా, వైఎస్ఆర్సిపి పార్టీ తరపున సాయిరాంరెడ్డి, జనసేన పార్టీ తరపున రవికుమార్, ఎలక్షన్ సూపరిండెంట్ జయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం సూచించిన ఆదేశాల మేరకు పటిష్టమైన ఓటర్ల జాబితా రూపొందించి ఎన్నికల నిర్వహణను మరింత పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకున్న తీసుకుంటున్నట్లు తెలిపారు. గత సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సూచించిన అంశాలను పరిగణలోకి తీసుకొని నిబంధనల మేరకు ఎన్నికల సంఘానికి నివేదించామన్నారు. రాజకీయ పార్టీలు బూతు ఏజెంట్లను తప్పనిసరిగా నియమించుకోవాలని జాయింట్ కలెక్టర్ పార్టీ ప్రతినిధులను సూచించారు. సిపిఎం పార్టీ తరపున నర్సింహులు మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులతో పాటు డెత్ ఓటర్లను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కోరారు. జనసేన పార్టీ ప్రతినిధి రవికుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఓటర్ల స్లిప్పులలో పేర్లతో పాటు ఫోటో కూడా ఉంటే సులువుగా ఓటర్లు గుర్తించవచ్చని ఇందుకు తగు చర్యలు తీసుకోవాలని జెసిని కోరారు.




## కాల్షియం కార్బైడ్ పండ్ల విక్రయాన్ని నిరోధించండి

### సాంప్రదాయ విధానంలో మగ్గ పెట్టిన మామిడి పండ్లను మాత్రమే విక్రయించండి.

### జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్.



నంద్యాల జిల్లా నంద్యాల బ్యూరో.(**ఏపీ టుడే న్యూస్**): సీజనల్ పండ్లు పక్వానికి వచ్చేందుకు కాల్షియం కార్బైడ్ వాడకాన్ని నిరోధించాలని జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పండ్ల దుకాణాల వ్యాపారులు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకట రాముడు, షాషావలి, ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, డిపిఓ జమ్మివుల్లా, ఎడి మార్కెటింగ్ రెహమాన్, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ సీజనల్ పండ్లు పక్వానికి వచ్చేందుకు కాల్షియం కార్బైడ్ వాడకాన్ని నిరోధించి వినియోగదారుల ఆరోగ్య రక్షణకు తోడ్పాటు అందించేందుకు పండ్ల దుకాణదారులు సహకరించాలని కోరారు. కాల్షియం కార్బైడ్ పండ్లు మాగబెట్టే ప్రక్రియను నిరోధించేందుకు వ్యాపారులు, వినియోగదారులకు అవగాహన కల్పించాలన్నారు. పురపాలక, గ్రామ పంచాయతీలలో ఆరోగ్య, వ్యవసాయ, ఉద్యానశాఖల అధికారులు ఈ విధానాన్ని నిలువరించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సహజ హార్మోన్ ఎథిలిన్ గ్యాస్ చేయడం ద్వారా మామిడి పండ్లను మాగబెట్టవచ్చన్నారు. ప్రజలకు హాని కలిగించే కాల్షియం కార్బైడ్ ఉపయోగించి పండ్లు మగ్గబెట్టే విధానాన్ని పూర్తిగా అరికట్టాలని సూచించారు. కాల్షియం కార్బైడ్ వాడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. శీతల గిడ్డంగిలో ఎథిలిన్ ఉపయోగించి పండ్లు మాగబెట్టే పద్ధతులపై వ్యాపారులు, విని యోగదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఉద్యానశాఖ అధికారులు పండ్లను మగ్గబెట్టే సురక్షిత విధానాలపై రైతులకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. ఆహార భద్రతా శాఖ సిబ్బంది అధికంగా శాంపిల్స్ సేకరించాలని, కార్బైడ్ వాడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీ, మునిసిపల్ సిబ్బందికి ఈ అంశంపై అవగాహన కల్పించాలన్నారు.



## హొళగుంద ఎస్సై దిలీప్ కుమార్ కు సన్మానం



కర్నూలు జిల్లా/హొళగుంద.(ఏపీ టుడే న్యూస్): స్థానిక మండలంలోని ఏప్రిల్ 12న జరిగిన హనుమాన్ జయంతి శోభాయాత్ర ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించి, సహాయ సహకారాలు అందించిన ఎస్సై దిలీప్ కుమార్ ను హనుమాన్ యూత్ సభ్యులు గురువారం ఘనంగా సన్మానించారు. అనంతరం హనుమాన్ యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం మీ సేవలు అమూల్యమైనవని, ప్రజా సమస్యల పరిష్కారానికి న్యాయపరంగా కృషి చేయాలని ఎస్సైని కోరారు. సన్మానించిన హనుమాన్ యూత్ సభ్యులకు ఎస్సై ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు ప్రసాద్, మహేష్, వెంకటగిరి, అనుపం బిశ్వాస్, చిదానంద, మంజు, సిద్ధ, తిక్క స్వామి తదితరులు పాల్గొన్నారు.




## నిఘా వైఫల్యం, భద్రతా లోపంపై విశ్లేషణ చేపట్టాలి




న్యూఢిల్లీ : జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడిఉగ్రవాద దాడిని కాంగ్రెస్ ఖండించింది. ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ ఘటనలో నిఘా వైఫల్యం, భద్రతాలోపంపై దర్యాప్తు చేపట్టాలని కాంగ్రెస్ పేర్కొంది. ఈ ఘటనను వినియోగించుకుంటూ మత ఘర్షణలు వ్యాప్తి చేసున్త బిజెపిపై ఆగ్రహం వ్యక్తం చేసింది. బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని పేర్కొంది. పహల్గాంలో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్ర దాడిలో 26 మంది పర్యాటకులు మరణించగా, పలువురు తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. గురువారం న్యూ ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి) సమావేశమైంది. ఈ దాడిని ఖండిస్తూ సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పార్టీ నేత కె.సి. వేణుగోపాల్ హాజరయ్యారు. పాకిస్తాన్ చేసిన పిరికి, ప్రణాళికాబద్ధమైన ఉగ్ర చర్య మన గణతంత్ర విలువలపై ప్రత్యక్ష దాడి . దేశవ్యాప్తంగా భావోద్వేగాలను రెచ్చగొట్టడానికి హిందువులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకున్నారు. అని సిడబ్ల్యుసి తీర్మానం పేర్కొంది. ఈ ఘటనను బిజెపి అధికారిక మరియు పరోక్ష మార్గాల (సోషల్‌మీడియా) ద్వారా అసమ్మతి, అపనమ్మకం, మత ఘర్షణలు వ్యాపించేందుకు వినియోగించుకుంటోందని మండిపడింది. ఈ రెచ్చగొట్టే చర్యల దృష్ట్యా ప్రశాంతంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. ”పహల్గాం అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ప్రాంతం. ఇక్కడ మూడంచెల భద్రత ఉంటుంది. కేంద్ర హోంశాఖ పరిధిలోని కేంద్ర పాలిత ప్రాంతంలో ఇటువంటి దాడికి దారితీసిన నిఘా వైఫల్యం, భద్రతా లోపాలపై సమగ్ర విశ్లేషణ నిర్వహించడం అత్యవసరం. విస్తృత ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ ప్రశ్నలను లేవనెత్తాల్సి వుంది. దారుణంగా జీవితాలను నాశనం చేసిన కుటుంబాలకు నిజంగా న్యాయం జరిగే ఏకైక మార్గం ఇదే ” అని తీర్మానంలో పేర్కొంది. భారతదేశ సమగ్రతను నిలబెట్టేందుకు, పర్యాటకులను రక్షించడానికి నిస్వార్థంగా ప్రయత్నించి అమరులైన స్థానిక గుర్రపుస్వారీ వ్యక్తి, టూరిస్ట్ గైడ్‌లకు సిడబ్ల్యుసి నివాళులర్పించింది.

## ట్రంప్ టారిఫ్‌లపై యుఎస్ కోర్టుకు 12 రాష్ట్రాలు



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షులు ట్రంప్ విధించిన టారిఫ్‌లను రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ట్రంప్ విధించిన టారిఫ్‌లను నిలిపివేయాలని కోరుతూ 12కి పైగా రాష్ట్రాలు న్యూయార్క్‌లోని యుఎస్‌కోర్ట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్‌ను ఆశ్రయించాయి. టారిఫ్‌లు చట్టవిరుద్ధమని, అమెరికా ఆర్థిక వ్యవస్థలో గందరగోళం సృష్టించాయని మండిపడ్డాయి. అమెరికా అధ్యక్షులు ట్రంప్ అమలు చేసిన విధానం చట్టబద్ధంగా అధికారాన్ని వినియోగించడానికి బదులుగా ఇష్టానుసారంగా వ్యవహరించినట్లుగా ఉందని దావాలో తెలిపాయి. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం ఆధారంగా తాను ఏకపక్షంగా సుంకాలు విధించవచ్చన్న ట్రంప్ వాదనను ఈ వ్యాజ్యం సవాలు చేసింది. సుంకాలు చట్టవిరుద్ధమని ప్రకటించాలని, ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు వాటిని అమలు చేయకుండా నిరోధించాలని కోర్టును కోరాయి. ఒరెగాన్ , అరిజోనా, కొలరాడో, కనెక్టికట్, డెలావేర్, ఇల్లినాయిస్, మయినె, మిన్నెసోటా, నెవాడా, న్యూమెక్సికో, వెర్మొంటో, న్యూయార్క్ రాష్ట్రాలు కోర్టును ఆశ్రయించాయి. ట్రంప్ టారిఫ్ పథకం పిచ్చిపట్టిన విధానం అని అరిజోనా అటార్నీ జనరల్ క్రిస్ మేయస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇది ఆర్థిక నిర్లక్ష్యమే కాకుండా చట్టవిరుద్ధమని అన్నారు. సుంకాలు విధించే అధికారం కాంగ్రెస్‌కు మాత్రమే ఉందని, అత్యవసర పరిస్థితి విదేశాల నుండి అసాధారణమైన మరియు తీవ్రమైన ముప్పు ఎదురైనపుడు మాత్రమే అమెరికా అధ్యక్షులు అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టాన్ని అమలు చేయగలరని వాదించారు. టారిఫ్‌ల విధింపుతో అధ్యక్షులు రాజ్యాంగ క్రమాన్ని ఉల్లంఘించారని, ఇది అమెరికా ఆర్థిక వ్యవస్థలో గందరగోళానికి దారితీసిందని పేర్కొన్నారు. గతవారం కాలిఫోర్నియాలోని యుఎస్ డిస్ట్రిక్ట్ కోర్టులో ట్రంప్ విధానాలపై డెమోక్రాట్ నేత, కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ దావా వేసిన సంగతి తెలిసిందే. దేశంలో అతిపెద్ద దిగుమతి దారుగా ఉన్న తన రాష్ట్రం బిలియన్ డాలర్ల ఆదాయాన్ని కోల్పోనుందని పేర్కొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ లో ఎన్‌కౌంటర్ - జవాన్ మృతి



జమ్మూ : జమ్మూ కాశ్మీర్‌లో భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో ఒక ఆర్మీ జవాను మృతి చెందినట్లు గురువారం అధికారులు తెలిపారు. ఉధంపూర్ జిల్లాలో సెర్చ్ ఆపరేషన్ తరువాత ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఉగ్రవాదుల ఉనికిపై సమాచారం ఆధారంగా ప్రారంభించిన కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో దూదు-బసంత్‌గఢ్ ప్రాంతంలో కాల్పులు జరిగాయని వారు తెలిపారు. నిర్దిష్ట నిఘా సమాచారం ఆధారంగా ఉధంపూర్‌లోని బసంత్‌గఢ్ ప్రాంతంలో ఈరోజు జమ్మూ కాశ్మీర్ పోలీసులతో సంయుక్త ఆపరేషన్ ప్రారంభించామని వైట్ నైట్ కార్ప్స్ ఎక్స్ లో తెలిపింది. భద్రతా దళాలు, ఉగ్రవాదుల భీకర కాల్పులు జరిగాయని తెలిపారు. ఈ దాడిలో జవాన్ కు తీవ్ర గాయపడ్డారు. ఉత్తమ వైద్య ప్రయత్నాలు ఉన్నప్పటికీ మరణించారని ఆర్మీ తెలిపింది. ఘటన స్థలం నుండి చివరి నివేదికలు వచ్చినప్పుడు ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని వారు తెలిపారు.

## బీజాపూర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి



బీజాపూర్ (ఛత్తీస్‌గఢ్) : ఛత్తీస్‌గఢ్‌లో యాంటీ నక్సల్స్ ఆపరేషన్ కొనసాగుతోంది. తాజాగా ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలోని కరేగుట్ట ప్రాంతంలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు నక్సలైట్లు మృతి చెందారని పోలీసు అధికారులు గురువారం తెలిపారు. నక్సల్స్ ఏరివేత ఆపరేషన్ ఏప్రిల్ 21న ప్రారంభమైంది. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో నలుగురు మహిళలు సహా ఐదుగురు నక్సలైట్లు లొంగిపోయిన కొన్ని రోజుల తర్వాత ఈ ఆపరేషన్ ప్రారంభమైందని ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటిబిపి) తెలిపింది.

